మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



## విజన్2047 లక్ష్యంగా అభివృద్ధి

- ఫ్యూచర్ సిటీతో అనేక పెట్టుబడులు, పరిశ్రమలు
- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 16 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం విజన్2047 లక్ష్యంగా వేగంగా అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఉభయసభలను ఉద్దేశించి చేసిన ప్రసంగం అనంతరం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. గవర్నర్ ప్రసంగంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారని ఎమ్మెల్యే తెలి పారు. గృహిణుల కోసం అమలు చేస్తున్న పథకాల కారణంగా మహిళలు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా తీర్థ యాత్రలకు కుటుంబ సభ్యులతోకలిసి ప్రయాణాలు విస్తృతంగా వినియో గించుకుంటున్నారు అని గవర్నర్ ప్రస్తావించారని చెప్పారు. గృహజ్యోతి పథకం ద్వారా రాష్ట్రంలోని దాదాపు 49లక్షల కుటుంబాలకు ప్రతి నెలసుమారు రూ.600 వరకు ఆదాఅవుతోందని వెల్లడించారు. ఈ పథకం ద్వారా సామాన్య ప్రజలకు ఆర్థికఉపశమనం కలుగుతోందన్నారు. తెలం గాణకు భారీ స్థాయిలో పెట్టుబడులు వస్తున్నాయని గవర్నర్ తన ప్రసం గంలో పేర్కొన్నారని, దాదాపు రూ.5లక్షల 70వేల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి రానున్నాయని ఆయన చెప్పారు. ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలు తమ గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లను తెలంగాణలో ఏర్పాటు చేస్తున్నా యని, దేశంలోని గ్లోబల్‌క్యాపబిలిటీ సెంటర్లలో సుమారు 20 శాతం తెలంగాణ లోనే ఉన్నట్లు వెల్లడించారని అన్నారు. రాష్ట్ర విధానాలు మరియు అభి వృద్ధి కార్యక్రమాలపై గవర్నర్ వివరాలు వెల్లడించారని చెప్పారు. కొత్త గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా అసెంబ్లీలో ఎమ్మెల్యేలను కలుసుకునే అవకాశం గవర్నర్‌కి లభించిందని అయితే, ప్రధాన ప్రతిపక్ష నాయకుడు అసెంబ్లీకి రాకపోవడం ప్రజాస్వామ్య వ్యవస్థ ను అపహాస్యం చేసినట్లేనని ఆయన విమర్శించారు. ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్ ద్వారా తెలంగాణలో అనేక పరిశ్రమలు, అంతర్జాతీయ కంపెనీలు పెట్టు బడులు పెట్టేందుకుముందుకొస్తున్నాయని తెలిపారు.ముఖ్యమంత్రి అంత ర్జాతీయ వేదికలైన వరల్డ్‌ఎకనామిక్ ఫోరం,బయో ఏషియాసమిట్, గ్లోబల్ ఏఐసమిట్ వంటి కార్యక్రమాల ద్వారా తెలంగాణను ప్రపంచ పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రెండున్నర సంవత్సరాల్లోనే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. తెలంగాణ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రతిబింబంగానే గవర్నర్ ప్రసంగం ఉందని, ప్రజలు దీనిని గమనించాలని ఆయన కోరారు.

## సిలిండర్లు బ్లాక్‌లో విక్రయిస్తే నాకు తెలపండి..

- డీలర్ షిప్పులు రద్దు చేయిస్తా
- జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి



ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

**జడ్చర్ల, మార్చి 16 ప్రభాతవార్త:** ప్రజలు కూడా సిలిండర్లను బ్లాక్ లో కొనుగోలు చేసినట్లయితే దానికి సంబంధించిన ఆధారాలు తన దృష్టికి తీసుకురావాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి కోరారు. గ్యాస్ సిలిండర్ల బ్లాక్ మార్కెటింగ్‌కు సంబంధించిన ఆధారాలు తనకు నేరుగా పంపాలని, వాటినితాను అధికారుల దృష్టికి తీసుకెళ్లి అక్రమాలకు పాల్ప డిన డీలర్లపై చర్యలు తీసుకొనేలా చూస్తానని అనిరుధ్ రెడ్డి హామీ ఇచ్చా రు. వంట గ్యాస్ సిలిండర్లను ఎవరైనా బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు విక్రయిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అక్రమాలకు పాల్పడిన డీలర్ల డీలర్ షిప్పులను రద్దు చేయిస్తామని, అక్రమాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని జైలుకు పంపుతామని జడ్చర్ల ఎమ్మెల్యేజనంపల్లి అనిరుధ్‌రెడ్డి హెచ్చరించారు. దీనికి సంబంధిం చిన ఆధారాలు ఉంటే వాటిని తనకు పంపాలని కోరారు.ఇరాన్‌ఇజ్రాయిల్‌అమెరికా యుద్ధ నేపథ్యంలో వంట గ్యాస్ సిలిండర్లకు కొరత ఏర్పడిందని ప్రజలు ఆందోళన చెందుతున్న పరిస్థితుల్లో సోమవారం ఆయన వంట గ్యాస్ సిలిండర్ల కొరతపై జిల్లా సివిల్ సప్లయిస్ అధికారులు, ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులతో ఫోన్లో మాట్లాడి ప్రస్తుత పరిస్థితులను అడిగి తెలు సుకున్నారు. ప్రస్తుతం వంట గ్యాస్ సిలిండర్లకు కొరత అంటూ ఏమీ లేదని,సిలిండర్లను బుక్ చేసిన వారందరికీ వాటిని సరఫరా చేస్తున్నామని ఈ సందర్భంగా అధికారులు ఎమ్మెల్యేకు చెప్పారు. కాగా ముమ్ముందు సిలిండర్లు దొరకడం కష్టమోతుందన్న ప్రచారంతో ప్రజలు ఒకేసారి సొలిండర్ల కోసం గ్యాస్ ఏజెన్సీల వద్దకు వచ్చి బారులు తీరుతుండటంతో సిలిండర్లు దొరకడం లేదనేభావన కలుగుతోందని అనిరుధ్ రెడ్డి చెప్పారు. ఈ పరిస్థితిని ఆసరాగా తీసుకొని కొంత మంది డీలర్లు వంట గ్యాస్ సిలిండర్లను అధిక ధరలకు బ్లాక్ మార్కెట్లో విక్రయిస్తున్నారనే ఫిర్యాదులు కొన్ని తనదృష్టికి వచ్చాయని వెల్లడించారు. ప్రజలు ఇందోళన చెందు తున్న ప్రస్తుత పరిస్థితుల్లో డీలర్లు ఎవరైనా ఎక్కువ ధరలకు సిలిండర్లు విక్రయిస్తే వారి డీలర్‌షిప్పులను రద్దు చేయించడంతో పాటుగా చట్ట ప్రకారంగా వారిపై చర్యలు తీసుకొని తప్పు చేసినట్లుగా తేలిన వారిని జైలుకు పంపిస్తానని హెచ్చరించారు. మండల స్థాయిలో ఉండే రెవెన్యూ, పోలీసు, సివిల్ సప్లయిస్ అధికారులు వంట గ్యాస్ సిలిండర్ల పంపిణీని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, పరిస్థితులను సమీక్షించి అవసరమైన చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు.

## నారాయణపేట జిల్లా కలెక్టర్‌గా ప్రతీక్ జైన్ బాధ్యతల స్వీకరణ



కలెక్టరేట్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న జిల్లా నూతన కలెక్టర్ ప్రతీక్ జైన్

**నారాయణపేట, మార్చి 16 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా నూతన కలెక్టర్‌గా ప్రతీక్ జైన్ సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా అధికారులు కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి ముందుగా కలెక్టర్‌ను కలిసి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, ఏవో శ్రీధర్‌తో పాటు ఇతర జిల్లా అధికారులు కూడా హాజరయ్యారు. అధికారులు కలెక్టర్ ప్రతీక్ జైన్‌కు పూల మొక్కలు, నోట్ పుస్తకాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం నూతన కలెక్టర్‌గా మొదటి రోజే ప్రభుత్వ పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ క్రమంలో నారాయణపేట జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు వద్ద రూ.55 కోట్ల వ్యయంతో నిర్మాణంలో ఉన్న నూతన కలెక్టరేట్ భవన సముదాయ పనులను ఆయన పరిశీలించారు.ముందుగా అక్కడికి చేరుకుని ఇప్పటివరకు జరిగిన నిర్మాణ పనుల పురోగతిని ఆర్అండ్‌బి అధికారులను అడిగి తెలుసుకున్నారు నిర్మాణ పనుల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి -మిగతా4లో..



ఫర్టిలైజర్ షాపు రికార్డులను తనిఖీలు చేస్తున్న కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

## విత్తనాలు → ఎరువులు
# రైతులకు కొరత లేకుండా సరఫరా చేయాలి

- వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి
- డిజిటల్ క్రాప్ సర్వే , ఫార్మర్ రిజిస్ట్రేషన్ పక్కాగా నిర్వహించాలి
- గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**గద్వాల మార్చి 16, ప్రభాతవార్త:** రైతులకు అవసరమైన విత్తనాలు,ఎరువులు కొరత లేకుండా సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు.సోమవారం జిల్లా కేంద్రంలోని శివ శంకర్ ఆగ్రో ట్రేడర్స్ ఫర్టిలైజర్స్ షాప్ ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం వారికి పెద్దపీట వేస్తోందన్నారు. ఎరువుల స్టాక్ వివరాలను ప్రతి రోజూ బోర్డుపై స్పష్టంగా ప్రదర్శించాలని, స్టాక్ బోర్డు ప్రకారం కచ్చితంగా నిల్వలు ఉండాలన్నారు. స్టాక్ లెక్కలలో తేడా వస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్టాక్ వివరాలను ఖచ్చితంగా రిజిస్టర్‌లో నమోదు చేయాలనీ, ఎరువుల ధరలు ప్రభుత్వ నియమాల ప్రకారం ఉండాలన్నారు. అన్ని విక్ర యాలు ఈ పాస్ యంత్రం ద్వారా మాత్రమే జరగాలని, లైసెన్స్ లేకుండా ఎరువుల అమ్మకాలు జరగకూడదనిపేర్కొన్నారు. వ్యవసాయ శాఖ అధికారు లు తరచూ పెస్టిసైడ్ దుకాణాల్లో తనిఖీలు నిర్వహించి, రైతులకు ఎరువుల కొరతఏర్పడకుండా క్షేత్రస్థాయిలో తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బస్తీ దవఖానాలో తనిఖీలు...జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ బస్తీ దవాఖా నాను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు.ఇక్కడ నిల్వచేసిన మందులు, వైద్య సామగ్రిని సెంట్రల్ డ్రగ్ స్టోర్‌కు తరలించాలని ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులకార్యాచరణ కార్యక్రమంలోభాగంగా ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి లోపల, పరిసర ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ సిబ్బందికి సూచించారు .అంతకుముందు గోనుపాడు శివారులో కలెక్టర్ పొలాలను సందర్శించి పంటల స్థితిగతులను పరిశీలించారు.ఈ సందర్భంగా పలువురు రైతులతో మాట్లాడారు. డిజిటల్ క్రాప్ సర్వే, ఫార్మర్ రిజిస్ట్రేషన్ పకడ్బందీగా చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరప్ప, మండల వ్యవసాయాధికారి ప్రతాప్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



బస్తి దవఖానలో సిబ్బందికి ఆదేశాలు జారీ చేస్తున్న కలెక్టర్

## గణనపై సంపూర్ణ అవగాహన అవసరం : కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**గద్వాల మార్చి 16, ప్రభాతవార్త:** జనాభా లెక్కల ప్రక్రియలో భాగంగా మొదట ఇండ్ల గణన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని, ఇందుకు గాను గణనపై సంపూర్ణ అవగాహన అవసరమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం గద్వాల ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లాస్థాయి చార్జ్ అధికారులు, అదనపు చార్జ్ అధికారులకు ఇండ్ల గణనపై మూడు రోజులపాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ ప్రతి 10సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే జన గణన,ఇండ్ల గణన కార్యక్రమంలో భాగంగా 2026 సంవత్సరంలో మొదటి విడతలో ఇండ్ల గణన కార్యక్రమాన్ని పూర్తి డిజిటలైజేషన్ పద్ధతిలో స్మార్ట్ ఫోన్ ద్వారా చేపట్టడం జరుగుతుందని,ఇందులో భాగంగా ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్లి సమాచారాన్ని సేకరించి వివరాలు నమోదుచేసి ఇండ్ల జాబితారూపొందిస్తారని తెలిపారు.ఈ ప్రక్రియను ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు,చార్జింగ్ అధికారులు నిర్వహిస్తారని, చార్జ్ అధికారులుగా తహసిల్దార్లు, అదనపు చార్జ్ అధికారులుగా మండల పరిషత్ అభివృద్ధి అధికారులు వ్యవహరిస్తారని తెలిపారు.జిల్లాలో ఆయా ప్రాంతాల్లోఉండే జనాభా ఆధారంగా బ్లాక్‌లుగా విభజించుకొని గణన చేపట్టాల్సి ఉంటుందన్నారు. ప్రస్తుతం ఇండ్లగణన పూర్తయితే 2027 ఫిబ్రవరిలో ఎన్యూమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం నిర్దేశించిన 33ప్రశ్నలను అడిగి వివరాలను నమోదు చేస్తారన్నారు. ప్రస్తుతం చేపట్టే గణన ఆధారంగానే భవిష్యత్తులో వివిధ వర్గాలకు ఆయా సందర్భాల్లో రిజర్వేషన్లు నిర్ణయించడం జరుగుతుంది కాబట్టి గణనను పక్కాగా చేపట్టాల్సి ఉందన్నారు.జిల్లాలో సుమారు 1100 మంది ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లుఅవసరమవుతారని, ఉపాధ్యాయులకు ఈ విధులు అప్పగించాలన్నారు. ఈ జనాభా గణనను పూర్తిగా డిజిటల్ విధానంలో చేయాల్సి ఉన్నందున 20262027 సెన్సెస్ ప్రాధాన్యతను సంతరించుకుందన్నారు. సెన్సెస్ ఇండెక్స్ పుస్తకాన్ని పూర్తిగా చదివిఅవగాహన పెంపొందించుకోవాలని, ట్రైనర్లు వివరించే ప్రతి అంశంపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఆర్డిఓ శ్రీనివాసరావు, సెన్సెస్ ఆపరేషన్ జాయింట్ డైరెక్టర్ లాజర్, సిపిఓ పాపయ్య, ట్రైనర్ సుల్తాన్, సంబంధిత ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మూల్యాంకనం పారదర్శకంగా నిర్వహించాలి

- మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 16 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లాలో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ స్పాట్ వాల్యుయేషన్ క్యాంపును జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా సమాధాన పత్రాల మూల్యాంకనం జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు. మూల్యాంకనం పారదర్శకంగా, సమయానికి పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వాల్యుయేషన్ క్యాంపులో పనిచేస్తున్న అధ్యాపకులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు.అలాగే సమాధాన పత్రాల మూల్యాంకనంలో నిష్పాక్షికత పాటించాలని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని జాగ్రత్తగా పేపర్లను మూల్యాంకనం చేయాలని అధ్యాపకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ విద్య అధికారిశాఖ అధికారులు,క్యాంపు ఇన్‌చార్జ్‌లు వాల్యుయేషన్‌లో పాల్గొంటున్న అధ్యాపకులు పాల్గొన్నారు.



ఇంటర్ వ్యాల్యుయేషన్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్

### ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి : కలెక్టర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 16 ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన ఫిర్యాదులను ప్రాధాన్యత నిచ్చి పెండింగ్‌లో ఉంచకుండా సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 165 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్‌లకు విన్నవించారు. జిల్లా కలెక్టర్ ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి వారి సమస్యలు శ్రద్ధగా విని సంబంధిత అధికారులతో మాట్లాడి ఎండార్స్ చేస్తూ ఫిర్యాదులు పరిష్కారం చేయాలని సూచించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ మాట్లాడుతూ సీఎం కార్యాలయం నుండి వచ్చిన ఫిర్యాదులు,ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ కు అందిన పెండింగ్ ఫిర్యాదులు శాఖల వారీగా సమీక్షించారు. మూడు నెలలకు మించి పెండింగ్ లో నున్న ఫిర్యాదులు అన్ని వెంటనే పరిష్కరించాలని, గత ప్రజావాణి లో కూడా జిల్లా కలెక్టర్ సమీక్షించి ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. సమావేశంలో భూసేకరణ విభాగం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాంరెడ్డి, జిల్లా పరిషత్ సిఈఓ వెంకట్ రెడ్డి, డి.ఆర్.డి.ఓ. నరసింహులు, ఆర్డీఓ నవీన్ పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను వినియోగంలోకి తేవాలి

- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి, మార్చి 16 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలో నిర్మాణం పూర్తి చేసుకొని నిరుపయోగంగా ఉన్న నూతన టౌన్ హాల్, నూతన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కాంప్లెక్స్‌ను వెంటనే వినియోగంలోకి తీసుకొచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ వనపర్తి పట్టణంలో నూతనంగా నిర్మించిన టౌన్ హాల్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ సముదాయాన్ని సంబంధిత అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వాటిని వెంటనే వినియోగంలోకి తెచ్చే దిశగా సంబంధిత అధికారులకు కీలక సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ నూతనంగా నిర్మించిన టౌన్‌హాలలో పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. నిధులు ఉన్నప్పటికీ పనులు ముందుకు సాగకపోవడంపై సంబంధిత పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. టౌన్ హాల్లో పెండింగ్‌లో ఉన్న ఫర్నిచర్‌సామాగ్రి సమకూర్చడం, సౌండ్ ప్రూఫ్ చేయించడం వంటి పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పంచాయతీ రాజ్, పబ్లిక్ హెల్త్ విభాగాలు సమన్వయంతో పనులను వెంటనే పూర్తి చేసి వచ్చే నెల రోజుల లోపు వినియోగంలోకి తెచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.గతంలో టౌన్‌హాల్ నిర్మాణం కోసం రూ.3.75 కోట్లు మంజూరు అయ్యాయని, అందులో పూర్తయిన పనులు మినహా మిగతా నిధులతో పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా నూతన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కాంప్లెక్స్ సముదాయాన్ని కూడా ఏప్రిల్ ఒకటో తేదీ లోపు వినియోగంలోకి తెచ్చేదిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆదిశగా వెంటనే దుకాణాలను వ్యాపారులకు కేటాయించేందుకు లక్కీ డ్రా ప్రక్రియ ద్వారా ముందుకు వెళ్లాలన్నారు. దుకాణాలను పొందేందుకు ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకునేందుకు ప్రకటనలు ఇచ్చి తెలియజేయాలన్నారు. అదేవిధంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ తరలింపు కోసం నూతన ఇంటిగ్రేటెడ్ మార్కెట్లో కావాల్సిన సౌకర్యాలను సమకూర్చుకోవాలని సూచించారు. వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, పబ్లిక్ హెల్త్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ సిబ్బంది, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట వున్నారు.



ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్, అధికారులు

## ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాలలో భాగస్వాములు కావాలి

- రాష్ట్ర పశుసంవర్ధక క్రీడల శాఖ మంత్రి డా. మంత్రి వాకిటి శ్రీహరి

**మక్తల్ టౌన్, మార్చి16 ప్రభాతవార్త:** రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని తమకు చేతనైనంత ఇతరులకు సహాయం అందించడం గొప్ప వరంగా భావించాలని రాష్ట్ర పశుసంవర్ధక క్రీడల శాఖ మంత్రి డా. వాకిటి శ్రీహరి అన్నారు. మక్తల్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బురాన్ ఆధ్వర్యంలో 30 మంది మున్సిపల్ వర్కర్లకు బట్టల పంపిణీ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి బురాన్‌తో కలిసి మున్సిపల్ వర్కర్లకు బట్టలు పంపిణీ చేశారు.తదనంతరం ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ప్రత్యేకంగా నిరుపేదలకు తనవంతు సహాయం అందజేస్తున్న బురాన్‌ను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు.ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. సేవ చేయడం కూడా అదృష్టంగా భావించాలని అన్నారు. ఇచ్చే శక్తి గుణం ఉన్నప్పటికీ తీసుకునే వారు కూడా ఉంటేనే దానం చేసే అవకాశం లభిస్తుందన్నారు. రంజాన్ మాసంలో దానం చేయడం అనేది గొప్ప అవకాశం గా భావిస్తారని గత కొంతకాలంగా బురాన్ ఈ కార్యక్రమం చేపట్టడం ఎంతో అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస హన్మంతు, 13వ వార్డు కౌన్సిలర్ సరితగోవింద్‌రావు ,కాంగ్రెస్ నాయకులు కట్టాసురేష్ కుమార్‌గుప్తా, గోవింద రావు, గోవర్దన్,కావలి తాయప్ప, వల్లంపల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ సిబ్బందికి బట్టలు అందజేస్తున్న మంత్రి వాకిటి శ్రీహరి

## సిలిండర్లకు కొరతలేదు

- జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్
- మూడో రోజు ముమ్మరంగా తనిఖీలు
- 53 డొమెస్టిక్ సిలిండర్లు స్వాధీనం



డొమెస్టిక్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్న అధికారులు

**మహబూబ్‌నగర్, మార్చి16 ప్రభాతవార్త :** గృహావసరాల కోసం డొమెస్టిక్ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదని ఆన్లైన్ లో బుక్ చేసుకోవాలని మహబూబ్‌నగర్ జిల్లా పౌరసరఫరాల అధికారి గంప శ్రీనివాస్ తెలిపారు.మహబూబ్‌నగర్ జిల్లాలోపౌరసరఫరాలశాఖ డి.టి.లు, అధికారులు,పోలీస్ శాఖ ఎస్. ఐ/ సి. ఐ లతో సంయుక్తంగా ఏర్పాటు చేసిన టీమ్‌లు సోమవారం బాలా నగర్,నవాబ్ పేట మండలాల్లో రెస్టారెంట్‌లు,హోటల్‌లు వాణిజ్య సంస్థలలో తనిఖీలు చేశారు.ఈ తనిఖీల్లో బాగంగా డొమెస్టిక్ సిలిండర్‌లను వాణిజ్య పరంగా వినియోగి స్తున్న వాణిజ్య సంస్థలపై 22 కేసులు నమోదు చేసి 29 డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ లను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్ తెలిపారు.అదే విధంగా హన్వాడ గండీడ్, ముహమ్మదాబాద్ మండలాల్లో కూడా పౌరసరఫరాల శాఖ,పోలీస్ శాఖ అధికారులు దాడులు నిర్వహించి 18 కేసులు నమోదు చేసి అక్ర మంగా వినియోగిస్తున్న 24 సిలిండర్ లు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు గృహ అవసరాలకు డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ లు కొరత లేదని, సోషల్ మీడియా వాట్సప్‌లో ప్రచారం చేస్తున్న వదంతు లు నమ్మ వద్దని,గ్యాస్ డీలర్ దగ్గర ఆన్ లైన్,వాట్స్ అప్ ద్వారా బుక్ చేసుకోవాలని ఆయన తెలిపారు.

## రేషన్ దుకాణాల్లో ముక్కిన బియ్యం

**నర్వ మార్చి 16 ప్రభాతవార్త :** నర్వ మండలంలోని పాతర్చేడ్‌తో పాటు మండలం లోని పలు రేషన్ దుకాణాల్లో ముక్కిన బియ్యం పంపిణీ చేస్తున్నారని వినియోగదారులు వాపోతున్నారు. ముక్కిన బియ్యం మాకొద్దని వినియోగదారులు అంటున్నారు. ఇంతకు ముందు లాగానే ఈ నెల కోటా కూడా అదే విధంగా వచ్చాయని వారు విచారం వ్యక్తం చేశారు.ఇవి తినేందుకు పనికి రావని అంటున్నారు. పాతర్చేడ్ గ్రామంలో సోమవారం పంపిణీ చేసిన బియ్యం నాసిరకంగా ఉన్నాయని వినియోగదారుడు బోయ కృష్ణయ్య పేర్కొన్నాడు. బియ్యంలో గడ్డలతో పాటు ఎరుపు, పసుపు, తెలుపు రంగులున్నాయని వినియోగదారులు తెలిపారు.ఈ నెల కోటా కూడా ముక్కిన బియ్యం వచ్చినట్లు చెబుతున్నారన్నారు. ఇప్పుడు బియ్యం తీసుకోకపోతే తదు పరి కోటా బియ్యం రావేమోనని భయపడి వచ్చిన తీసుకుంటున్నామని అంటున్నారు.



రేషన్ షాపుల్లో ముక్కిన బియ్యం సరఫరా చేస్తున్న దృశ్యం

### నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయాలి



ప్రభుత్వము పేదల కోసం అందిస్తున్న సన్న బియ్యము నాణ్యతతో కూడిన వాటిని సరఫరా చేయాలి. ముక్కిన,పురుగులు,రంగు మారిన బియ్యాన్ని సరఫరా చేసి రేషన్ దుకాణాల్లో పంపిణీ చేయకుండా చూడాలి. ఇలాంటి బియ్యాన్ని తింటే అనరోగ్యం పాలు కావడం జరుగుతుంది.అధికారులు,ప్రభుత్వం స్పందించి వినియోగ దారులకు నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయాలి.

— బోయ కృష్ణయ్య, వినియోగదారుడు పాతర్చేడ్ గ్రామం.

## రంజాన్ తోఫా పంపిణీ చేసిన సర్పంచ్



రంజాన్ తోఫా అందజేస్తున్న గ్రామ సర్పంచ్

**కోయిలకొండ మార్చి 14, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కోయిలకొండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు గ్రామ సర్పంచ్ సుజాత ఆనంద్ రంజాన్ తోఫా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ పర్వదినాని ముస్లిం సోదరులంతా ఆనందంగా జరుపుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ తోఫా పంపిణీ చేసిందని సర్పంచ్ సుజాత ఆనంద్ తెలిపారు. రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనదని సర్పంచ్ తెలిపారు. అర్హులైన ముస్లిం అందరికీ రాష్ట్ర ప్రభుత్వం తోఫాను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వై విద్యాసాగర్ గౌడ్, గ్రామ ఉపసర్పంచ్ దోరేపల్లి తిరుపతయ్యగౌడ్, మండల మైనార్టీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగౌస్, గ్రామ మాజీ ఎంపిటిసి వేముల జగన్ గౌడ్, నాయకులు నాయకులు ఎం రామస్వామి, మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల విక్రం తేజ్ గౌడ్, వై పవన్ కుమార్ గౌడ్, దస్తు, బండి నాగరాజు, మైబు, అబ్బు చావుస్, యూనుస్, సద్దాం, హసన్ చావుస్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలంటూ రైతు సంఘం ధర్నా

**ఆత్మకూర్ మార్చి 16, ప్రభాతవార్త :** దేశవ్యాప్తంగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే చర్యలు చేప ట్టాలంటే అఖిల భారత ఐక్య రైతు సం ఘం ఆధ్వర్యంలో సోమవారం రోజు ఆత్మకూర్ తాసిల్దార్ కార్యాలయం ముం దు ధర్నా నిర్వహించి అనంతరం గిర్దావ ర్కు సమస్యలతో కూడిన విడితి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా అఖిలభా రత ఐక్య రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే రాజన్న మాట్లాడుతూ రైతాంగ సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి గా విఫలమవుతున్నాయని రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించగా ఆర్థిక ఇబ్బందుల్లో కొరకు పోతున్నప్పటికీ ప్రభు త్వాలు మాత్రం రైతులను ఆదుకోవడంలో నిరంకుశంగా వివరిస్తున్నాయంటూ ఆయన తీవ్రస్థాయి లో ఆరోపించారు. రైతులకు అందించాల్సిన రైతు భరోసా నిధులను తక్షణమే విడుదల చేయాలని ఇప్పటికే వర్షాకాలం సీజన్ పూర్తయి రబి సీజన్ కొనసాగుతున్నప్పటికీ రైతు భరోసానిధులు విడుదల చేయకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే రైతుల సమస్యలపై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో అఖిలభా రత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలకు పునుకుంటామని ఆయన హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సి, రాజు, వెంకటయ్య, వెంకటేష్ తదితలతో పాటుగా పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉరికొయ్యను ముద్దాడిన వీరులు

**పియూలో షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ , వర్ధంతి పోస్టర్ ఆవిష్కరణ**

**మహబూబ్‌నగర్, మార్చి 16 ప్రభాతవార్త :** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పాలమూరు యూనివర్సిటీలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 95వ వర్ధంతి సందర్భంగా పోస్టర్ ను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షకార్యదర్శులు మారుతీ సీతారాం మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా భారత స్వతంత్ర సమర చరిత్రలో వలసవాద విముక్తి ఎన్నో గొప్ప పోరాటాలు జరిగాయి. పోరాటాలలో యువకులు విప్లవాత్మకమైన ఆలోచనల కు ప్రతీకగా నిలిచారు. వారిలో షహీద్ భగత్ సింగ్, రాజు గుర్, సుఖ్ దేవ్, వంటి విప్లవ వీరులు బ్రిటిసు సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుతూ తమవేడి నెత్తురు చుక్కలను ధారబోసి తమ విలువైన ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు హర్ష వర్ధన్, సహాయ కార్యదర్శి సంజీవ్, పాలమూర్ యూనివర్సిటీ నాయకులు బాలు నవీన్ తిరుమలేష్, రాములు, ఆంజనేయులు, మమత శిరీష, స్వాతి, అరుణలతో పాటు పాల్గొన్నారు.

## డాక్టరేట్ అందుకున్న శ్వేతా

## విద్యా మందిర్ విద్యాలయ చైర్మన్ నరేందర్

**కోయిల్ కొండ మార్చి 14, ప్రభాతవార్త :** సోషల్ సర్వీస్‌లో పిహెచ్‌డి చేసినందుకు ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ జర్మనీ వారు హైదరాబాదులోని రవీంద్ర భారతి లో కోయిలకొండ మండలం పారుపల్లి శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్ కరస్పాండెంట్ నరేందర్ కు డాక్టరేట్ ప్రధానం చేశారు. దీంట్లో భాగంగానే ప్రగతి ఫౌండేషన్ హైదరాబాద్ వారు సైతం బెస్ట్ సోషల్ సర్వీస్ అవార్డు 2026 సంవత్సరానికి ప్రదానం చేశారు. విద్యారంగంలో వి ద్యార్థులకు గత 25 సంవత్సరాలుగా ఉత్తమ సేవలు అందించి వారి భవిష్యత్తుకు బంగారు బాట లు వేసి ఎంతోమంది విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చిన శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్ కరస్పాండెంట్ నరేందర్ సేవలను గుర్తించి ఈ అవార్డులను ప్రధానం చేయడం అభినందనీయమని గ్రామ సర్పంచ్ రాజా రఘుపతి రెడ్డి, ఉప సర్పంచ్ శివ ప్రకాష్ గౌడ్, గ్రామ పెద్దలు, అన్నారు. ఉత్తమ సేవలకు డాక్టరేట్ అవార్డు అందుకున్న సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సుహార, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## అధికారుల సూచనల మేరకు

## రసాయనిక ఎరువులను వినియోగించుకోవాలి

**ఖిల్లా గణపురం మార్చి 16, ప్రభాతవార్త:** రైతులు పంటలకు వ్యవసాయ అధికారుల సూచనల మేరకు రసాయనిక ఎరువులు వాడాలని మండల వ్యవసాయ అధికారి మల్లయ్య అన్నారు. సోమవారం మండల పరిధిలోని అప్పారెడ్డిపల్లి గ్రామ రైతు వే దికలో ఆ క్లస్టర్ పరిధిలోని రైతులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 14వేల ఎనిమిదివందల ఎకరాల వరిసాగు చేశారని వ్యవసాయ అధికారుల సూచనలతో తగు మోతాదులలో ఎరువులను వాడుకోవాలని చెప్పారు నానో యూరియాతోపాటు నానో డిఎపి పిచికారి చేయడంవల్ల పంటల ఎదుగుదలతో పాటు భూమి గుల్లబారకుండా ఉంటుందని చెప్పారు. రైతులు తమ కుటుంబ అవసరాల కోసం సేంద్రియ వ్యవసాయం చేపట్టాలన్నారు పంటలపై పిచికారి చేయడం వలన భూమి సారవంతాన్ని కోల్పోతుందని రసాయనిక ఎరువులు వాడిన పంటలను మనం వాడడం వలన అనారోగ్యానికి గురవుతున్నామని చెప్పారు. తమ అవసరాలకు కొద్దిగా పంటలను సేద్యం చేసుకోవడం వల్ల వాటి విలువ తెలుస్తుందని రాబోయే రోజుల్లో సేంద్రియ వ్యవసాయం వైపు రైతులు తమ దృష్టిని సారించాలన్నారు. సేంద్రియ వ్యవసాయంపై ఆసక్తి ఉన్న రైతులకు వారు అడిగితే శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగయ్య ఉపసర్పంచ్ నాగన్న కొత్తగొల్ల కృష్ణయ్య అనవేని కృష్ణయ్య జంగం పరమేష్ శ్రీనివాసులు నరసింహారెడ్డి పలువురు రైతులు పాల్గొన్నారు.

## గురుకుల కళాశాల నందు వైద్య శిబిరం

**ఎరవల్లి మార్చి 16, ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల్ జిల్లా ఇటిక్యాల మండలంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల నందు సోమవారం ఆర్‌బిఎస్‌కే బృందము వైద్య శిబిరము నిర్వహించారు. వైద్య శిబిరంలో 444 మంది విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేసి కంటి సమస్యలు ఉన్న 43 మంది, పంటి సమస్యలు ఉన్న 43 మంది , మిగతా ఆరోగ్య సమస్యలు ఉన్న 62 మంది విద్యార్థులను గుర్తించి వీరందరికీ మందులు పంపిణీ చేశారు. వ్యక్తిగత పరిశుభ్రత, ఎండాకాలం లో ఒడదేబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఈ వైద్య శిబిరానికి ప్రిన్సిపల్ ఇ.సురేష్ ఉపాధ్యాయులు అందరూ సహకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శేఖర్ సూపర్వైజర్ ఎలిజబెత్, విశ్వనాథమ్మ, ఏఎన్ఎంలు గోపాలమ్మ, నాగేశ్వరమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆధ్వర్యంలో రంజాన్ ఇఫ్తార్ విందు

**భారీగా పాల్గొనాలని మాజీ పీఏసీ చైర్మన్ నర్సింహులు**

**మద్దూరు, మార్చి 16 ప్రభాతవార్త :** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని మద్దూరు మున్సిపాలిటీ కేంద్రంలోని షా గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం ప్రభుత్వ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు నిర్వహించనున్నట్లు మాజీ పీఏసీ చైర్మన్ నర్సింహులు తెలిపారు. ఉమ్మడి మద్దూరు, కొత్తపల్లి మండలాలకు చెందిన ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. రంజాన్ మాసం సోదరభావం, శాంతి, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, మత పెద్దలు, పట్టణ ప్రజలు హాజరు కానున్నట్లు తెలిపారు. పవిత్ర రంజాన్ సందర్భంగా నిర్వహిస్తున్న ఈ ఇఫ్తార్ విందు ద్వారా సమాజంలో ఐక్యత మరింత బలపడుతుందని నర్సింహులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ యువనాయకుడి ఔదార్యం

**అనాథ పిల్లల్ని శిశు సంరక్షణకు తరలించిన గడ్డం సాయి**



శిశు సంరక్షణ కేంద్రానికి తరలిస్తున్నదృశ్యం

**భూత్పూర్, మార్చి16, ప్రభాతవార్త:** గత కొన్ని రోజులుగా భూత్పూర్ బస్టాండ్‌లో చెత్తాచెదా రాలేరుకుంటూ తిరుగుతున్న ముగ్గురు అనాథపిల్లల్ని పట్టణ యువజన కాంగ్రెస్‌నాయకుడు గడ్డంసాయిప్రసాద్ జిల్లా కేంద్రంలోని 1098కి డయల్ చేయడంతో సిబ్బంధి ఇక్కడికి చేరుకుని వ్యాన్‌లో అనాథ పిల్లల్ని ఎక్కించుకుని వారిని జిల్లా కేంద్రంలోని శిశు సంరక్షణ కేంద్రానికి తీసుకెళ్లారు. ఇదంతా గడ్డం సాయిప్రసాద్ ముందరుండి అనాథలకు ఆశ్రయం కల్పించడం పలువురు గడ్డం సాయిప్రసాద్ ఉదారత్వం, ఔదారత్వాన్ని ప్రశంసించారు.

## కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేస్తే చర్యలు తప్పవు



సమావేశంలో మాట్లాడుతున్న వనపర్తి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి

**అమరచింత మార్చి 14, ప్రభాతవార్త :** కాంగ్రెస్‌పార్టీలో ఉంటూ కాంగ్రెస్‌పార్టీకి ద్రోహం చేస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, శివసేన రెడ్డి అన్నారు. సోమవారం అమరచింత మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షులు, శివసేనా రెడ్డి, పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి, కేశం నాగరాజుగౌడ్‌తో కలిసి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను దశలవారీగా అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికుల గడపగడపకు తీసుకెళ్లాలని వారు కోరారు. రాష్ట్ర పశు సమర్థత శాఖ మంత్రి వర్యులు, వాకిటి శ్రీహరి సహకారంతో అమరచింత మున్సిపాలిటీతో పాటు గ్రామాలని అభివృద్ధికి పూనుకున్నారని వారు అన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత విద్యుత్తు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు రుణమాఫీ, మహిళలకు 500 కే గ్యాస్, మహిళాలకు వడ్డీ లేని రుణాలు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దేనిని ఆయన అన్నారు. పిసిసి రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు బలోపేతానికి పట్టణాలతోపాటు, మండల, గ్రామ నూతన కాంగ్రెస్ పార్టీ కమిటీలను ఎన్నుకోబడుతుందని వారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిరంతరం పనిచేసే వ్యక్తిని కాంగ్రెస్ కార్యకర్తలు ఎన్నుకోవాలని ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులను కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో అమరచింత మున్సిపల్ చైర్ పర్సన్, జింక సువర్ణ రవి యాదవ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కేజీ మహేందర్ రెడ్డి, నందిమల్ల గ్రామ సర్పంచ్ రాజేందర్ రెడ్డి, మిట్ట నందిమల్ల సర్పంచ్, వడ్డే శ్రీనివాసులు, చిన్న కడుమూరు గ్రామ సర్పంచ్ శివకుమార్, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు లక్ష్మీకాంతరెడ్డి, ఆత్మకూరు మార్కెట్ డైరెక్టర్లు, శ్యాం కుమార్, కమలాకర్ గౌడ్, రవికాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రమేష్ ముదిరాజ్, జింక రవి, హనుమంతు నాయక్, తౌఫిక్, నరేష్, మహిపాల్, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలపై పడుతున్న భారాన్ని తగ్గించాలని సిపిఐ నిరసన




సిపిఐ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్న దృశ్యం

**ఆత్మకూర్ మార్చి 16, ప్రభాతవార్త:** కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని నడుపుతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇప్పటికైనా దేశ ప్రజలపై పడుతున్న భారాన్ని తగ్గించేందుకు మోనం వీడాలని ఆత్మకూరు మండల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం రోజు నిరసన ప్రదర్శన నిర్వహించారు. పటంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి గాంధీ చౌరస్తా వరకు సిపిఐ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించి అనంతరం గాంధీ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నరసింహ శెట్టి ఆత్మకూరు మండల కార్యదర్శి లక్ష్మీనారాయణ శెట్టి తదితరులు మాట్లాడుతూ సామ్రాజ్యా వ్యవస్థ ఉద్దేశంతో ప్రపంచంలోని ఇతర దేశాలపై అమెరికా యుధోన్మాదంతో యుద్ధం చేస్తూ ఒక భారతదేశానికే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ప్రజల స్థితిగతులు మార్చేందుకు చేస్తున్న ప్రయత్నాలను ఇప్పటికైనా వీడనాడాలని వారు విజ్ఞప్తి చేశారు. ఓవైపు అమెరికా ఇజ్రాయిల్ దేశాలు ఇరాన్ పై యుద్ధం కొనసాగిస్తూ ప్రజల ప్రాణాలు తీస్తూ మన దేశంలో కూడా అనేక విపత్కర పరిస్థితులు ఏర్పడుతున్నప్పటికీ ప్రపంచంలోనే ప్రజాస్వామ్య దేశంలో ప్రధానిగా కొనసాగుతున్న నరేంద్ర మోడీ యుద్ధం పై మోనం విడకపోవడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకు ఇప్పటికైనా నరేంద్ర మోడీ యుద్ధం ఆపేందుకు తక్షణమే చొరవ చూపాలని లేనిపక్షంలో దేశవ్యాప్తంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి తలెత్తుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా సిపిఐ ఆందోళన కార్యక్రమాలకు పిలుపునివ్వడంతో ఆత్మకూరు మండలంలో సైతం సిపి ఆధ్వర్యంలో పలురూపాలలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని దేశ ప్రజల ఆర్థిక వ్యవస్థ కుప్పకూలకముందే యుద్ధం ఆపేందుకు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో భవిష్యత్తు తరాలకు అంధకారాన్ని మిగిల్చిన వారవుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు శ్రీహరి, మోష, లింగన్న, ఖాజాపీర్ తదితరులతో పాటుగా పలువు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడీల అక్రమ అరెస్టులను ఖండించండి : సిఐటియు

**నారాయణపేట, మార్చి 16 ప్రభాతవార్త :** అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం నిర్వహించనున్న చలో హైదరాబాద్ కార్యక్రమానికి బయలుదేరుతున్న అంగన్‌వాడీలను రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల ద్వారా అక్రమంగా అరెస్టు చేయించడం ఖండనీయమని సిఐటియు జిల్లా కార్యదర్శి బలరాం అన్నారు. నారాయణపేట జిల్లాలోని మద్దూర్, మక్తల్, నారాయణపేట పరిధిలో అంగన్‌వాడీల ఇండ్ల వద్దకు వెళ్లి పోలీసులు అరెస్టులు చేయడం దారుణమని విమర్శించారు. అంగన్వాడీల పట్ల ప్రభుత్వానికి నిజమైన చిత్తశుద్ధి ఉంటే కనీస వేతనాన్ని వెంటనే రూ.18 వేలుగా పెంచాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీల ఉద్యమానికి భయపడి ప్రభుత్వం వేసవిలో ప్రభుత్వ పాఠశాలల మాదిరిగా ఒంటిపూట అంగన్వాడీ కేంద్రాలు నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడం వారి పోరాట ఫలితమేనని తెలిపారు. అలాగే అంగన్వాడీ కేంద్రాలకు వేసవి సెలవులు ఇవ్వాలని ప్రభుత్వం పరిశీలించడం కూడా ఉద్యమ విజయమేనన్నారు. అయితే కనీస వేతన పెంపు, ప్రీప్రైమరీ స్కూళ్లను బయట వారికి అప్పగించే నిర్ణయం, నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ రద్దు, రిటైర్మెంట్ బెనిఫిట్‌ను రూ.2 లక్షలకు పెంపు వంటి ప్రధాన సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. అంగన్‌వాడీల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అక్రమంగా అరెస్టు చేసిన అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు మరియు సిఐటియు నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## మహిళ సమైక్య భవనానికి స్థలం అనువైనది కాదు

### ఎంపీడీఓకు కొండాపూర్ గ్రామస్తుల వినతి



గ్రామ మహిళా సంఘం భవనానికి శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

**నవాబుపేట, మార్చి 16 ప్రభాతవార్త :** మొన్న కొండాపూర్ గ్రామ మహిళా సంఘం భవనానికి శంకుస్థాపన చేసిన గ్రామపంచాయతీ కార్యదర్శి, సర్పంచు ప్రజాప్రతినిధులు, స్థల పరిశీలన చేయకుండా శంకుస్థాపన చేశారని, ఆ స్థలంలో పెద్ద బావిగుంత ఉందని ఒకవేళ ఆ స్థలంలో భవన నిర్మాణం చేపట్టిన కొద్ది రోజుల్లోనే కుంగిపోయి ప్రభుత్వ నిధులు నేల పాలు అవుతాయని గ్రామస్తులు సోమవారం ప్రజావాణిలో ఎంపీడీవోకు అభ్యర్థన వినతి పత్రం అందజేశారు. గ్రామస్తుడైన ఎర్రోళ్ల రాఘవేందర్ రెడ్డి తన పొలంలో పెద్ద బావి గుంతను ఐదు నెలల క్రితమే పూడ్చి అట్టి స్థలాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. వారి పేరు ప్రతిష్టల కొరకు స్థలాన్ని ఇచ్చి గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు అందరూ కలిసి భూమిపూజ చేయడం జరిగిందన్నారు. భవనం నిర్మాణానికి ఆ స్థలము అనుకూలమైనది కాదు ఒకవేళ భవనం నిర్మానించిన వెంబడే కుంగిపోవడం జరుగుతుంది. స్థలం సరియైనది కాదని ఎస్సి వాడ కమిటీ హాల్ దగ్గర గ్రామకంఠం ల్యాండ్‌లో ఎస్సీ వాడ గ్రామ పెద్దలు భవనం కట్టుకునేందుకు నిర్ణయించడం జరిగింది. అందరి సమక్షంలో కొండాపూర్ కాంగ్రెస్ గ్రామ నాయకులు అందరు సమక్షంలో నిర్ణయం తీసుకుని స్థల పరిశీలన చేసి ఎస్సీ కాలనీలో నిర్మించడానికి గ్రామకంఠభూమి అనుగుణంగా ఉందని గ్రామస్తులు కొందరు వాపోతున్నారు.

## ఎంపీ నిధులతో గ్రామాలకు మహర్దశ...

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మీకాంత్ రెడ్డి



పిన్నంచర్ల గ్రామంలో సిమెంటు రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహిస్తున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మీకాంత్ రెడ్డి

**ఆత్మకూర్ మార్చి 14, ప్రభాతవార్త :** మహబూబ్‌గర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ ప్రత్యేక నిధులతో ఆత్మకూరు మండలంలోని వివిధ గ్రామాలకు మహర్దశ చేకూరనుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి అన్నారు. సోమవారం రోజు ఆత్మకూరు మండలంలోని పిన్నంచర్ల గ్రామంలో ఎంపీ నిధులతో చేపట్టే సిమెంటు రోడ్డు నిర్మాణ పనులకు మండల పార్టీ అధ్యక్షులు అశోక్ భూపాల్ యాదవ్ ఆధ్వర్యంలో బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి పనులకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా మూడు ముక్కలుగా ఆత్మకూరు మండలం ఏర్పాటు కావడమే కాకుండా పూర్వ వైభవం కోల్పోవడం పట్ల ఆత్మగ్ర ప్రజలు నిరాశానిస్పృహలకు లోనవుతున్నారని ఎంపీడీకే అరుణమ్మ గుర్తించడం తద్వారా ఆత్మకూరు మండలానికి ఎంపీ నిధులతో ప్రత్యేకంగా 25 లక్షల రూపాయలు కేటాయించి మండలంలోని పిన్నంచెర్ల, రేచింతల, గుంటిపల్లి తదితర గ్రామాలకు సిమెంటు రోడ్డు నిర్మాణాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్న. ఆత్మకూర్ అభివృద్ధి కోసం ఎంపీడీకే అరుణమ్మ కృత నిశ్చయంతో ఉన్నారని ఆయా గ్రామాలలో ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను బిజెపి నాయకులు, కార్యకర్తలకు ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన గుర్తు చేశారు. దేశంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి అందజేస్తున్న అభివృద్ధి ఫలాలను పేద ప్రజలకు అందే విధంగా బిజెపి కార్యకర్తలు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా గత శాసనసభ ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు 420 హామీలు గుప్పించి ప్రస్తుతం హామీలను అమలు చేయకుండా ప్రజల దృష్టిని మరల చేందుకు అనవసరమైన విషయాలను తెరపైకి తెస్తూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని ఆయన తీవ్రస్థాయిలో ఆరోపించారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో శ్రద్ధ చూపాలని లేనిపక్షంలో బిజెపి ఆధ్వర్యంలో నిరవధిక ఆందోళన కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ అశ్విని కుమార్ బిజెపి నాయకులు జిందె శ్రీనివాసులు, సురేష్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మనోహర్ గౌడ్, ఆత్మకూరు మండల బిజెపి మాజీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, గుంటిపల్లి గ్రామ ఉప సర్పంచ్ ఎల్లన్న, ఎద్దుల రాజు, ఆనంద్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు ముదిరాజ్ తదితరులతో పాటుగా పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఇంటి తాళాలు పగలగొట్టి

## వెండి, నగదు దొంగతనం



పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

**దామరగిద్ద, మార్చి 16 ప్రభాతవార్త :** దామరగిద్ద మండలంలోని మొగలమడక గ్రామంలో దొంగతనం జరిగింది. గ్రామానికి చెందిన మహమ్మద్ ఆసిఫ్ తండ్రి మోదిమియా జీవనోపాధి కోసం హైదరాబాద్‌లో ఆటో నడుపుతూ కుటుంబ సమేతంగా అక్కడే నివసిస్తున్నాడు. ఇటీవల పోలేపల్లి ఎల్లమ్మ జాతరకు గ్రామానికి వచ్చి, జాతర ముగిసిన అనంతరం తిరిగి హైదరాబాద్‌కు వెళ్లాడు. మార్చి 16 సోమవారం ఉదయం సుమారు 8 గంటల సమయంలో హైదరాబాద్ నుంచి గ్రామానికి వచ్చి ఇంటికి చేరుకున్నాడు. ఇంటి తలుపులు తెరిచి ఉండటంతో అనుమానం వచ్చి లోపలికి వెళ్లి చూడగా బీరువా తలుపులు కూడా తెరిచి ఉన్నట్లు గుర్తించాడు. బీరువాలో దాచిన వెండి కాళ్ల పట్టీలు, 10 వెండి ఉంగరాలు కలిపి సుమారు 15 తులాల వెండి అలాగే రూ.20,000 నగదు కనిపించకుండా పోయినట్లు తెలిసింది. గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళాలు పగలగొట్టి లోపలికి చొరబడి ఈ దొంగతనం చేసినట్లు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

### పశువులకు గాలికుంటు

## వ్యాధి నివారణ టీకాలు



గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేస్తున్న సిబ్బంది

**ఎరవల్లి మార్చి 16, ప్రభాతవార్త :** ఎర్రవల్లి మండల కేంద్రంలో సోమవారం పశువులకు గాలి కుంటూ వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని సర్పంచ్ అనిత కృష్ణ సాగర్ ప్రారంభించారు. పశువైద్యాధికారి డాక్టర్ వినయ్ పశువులకు గాలికుంటు టీకాలు వేసి గాలికుంటు వ్యాధి లక్షణాలు మరియు నివారణ గురించి వివరించారు రైతులు పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా టీకాలు తప్పనిసరిగా వేయించాలి. పశువులు ఆరోగ్యం ఉండేటట్లు చూసుకోవాలని రైతులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్వైజర్ భారతి షా, గోపాల మిత్రులు రాజేంద్ర, సింహ పాల్గొన్నారు.

### పారిశుద్ధ్య కార్మికులకు

## ఏకరూప దుస్తువుల పంపిణీ

**దామరగిద్ద, మార్చి 16 ప్రభాతవార్త :** దామరగిద్ద మండల పరిధిలోని ముస్తాపేట్ గ్రామంలో గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు గ్రామ సర్పంచ్ సరస్వతి ఏకరూప దుస్తువులను పంపిణీ చేసి వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామం పరిశుభ్రంగా ఉండాలంటే పారిశుద్ధ్య కార్మికుల పాత్ర ఎంతో ముఖ్యమని తెలిపారు. గ్రామంలో అంటువ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు పారిశుద్ధ కార్మికులు అంకితభావంతో తమ విధులను నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహిందర్, మాజీ ఎంపీటీసీలు అంజిలయ్య గౌడ్, రోషలప్ప, మాజీ సర్పంచులు రంగయ్య గౌడ్, లాలప్ప, వార్డు సభ్యులు రవి, భాస్కర్ గౌడ్, అశోక్ గౌడ్, వీరప్ప సార్, ఉసేనప్ప, రాములు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డుకు శంకుస్థాపన

**దామరగిద్ద, మార్చి 16 ప్రభాతవార్త :** దామరగిద్ద మండలం గత్ప గ్రామంలో నూతన సీసీ రోడ్డు నిర్మాణానికి గ్రామ సర్పంచ్ ఆవిటి మల్లమ్మ శంకుస్థాపన చేశారు. గ్రామ అభివృద్ధి దిశగా చేపట్టిన ఈ కార్యక్రమం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశా రు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పాల్గొ న్నారు. గ్రామంలో రోడ్డు సదుపాయం మెరుగుపడేలా చర్యలు తీసుకుంటున్న సర్పంచ్ ఆవిటి మల్లమ్మకు గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.

## నేడు నిరుద్యోగులకు జాబ్ మేళా

**గద్వాల మార్చి 16, ప్రభాతవార్త :** గద్వాల జిల్లాలోని నిరుద్యోగ యువతకు వివిధ కంపెనీలలో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి లక్ష్మి (ఇంచార్జి) ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళా ఈ నెల 17వ తేదీన ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు ఐడిఓసి కాంప్లెక్స్, నీ30/1 వద్ద నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళా ద్వారా వివిధ కంపెనీలలో సుమారు 200 ఉద్యోగాల భర్తీ చేపట్టనున్నట్లు వెల్లడించారు. జాబ్ మేళాలో 18 నుండి 35 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన నిరుద్యోగ యువత మరియు 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, డిప్లొమా, బీటెక్, ఎంబీఏ విద్యార్హతలు కలిగిన వారు అర్హులని పేర్కొన్నారు.

## ఇక సహించదు సేవ్ తెలంగాణ..

**అనే నినాదంతో కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతున్న బిజెపి**

**విజ్ఞప్తి పత్రంపై స్పందించకపోతే ఈనెల 20న ఆందోళన కార్యక్రమం : బిజెపి కృష్ణ మండల శాఖ**

**కృష్ణ, మార్చి 16 ప్రభాతవార్త :** బీజేపీ రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపు మేరకు ఇగ సహించదు తెలంగాణ..సేవ్ తెలంగాణ.. కార్యక్రమం లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించాలని బీజేపీ క్రిష్ణ మండల శాఖ ఆధ్వర్యంలో నల్లే నర్సప్ప అధ్యక్షతన మండల రెవెన్యూ అధికారికి మెమొరండం జారీ చేశారు. వారు ఇచ్చిన హామీలు యువతకు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, వృద్ధాప్య మరియు దివ్యాంగులకు పెన్షన్లు, కల్యాణ లక్ష్మి, పేదలకు గృహ నిర్మాణ పథకం, రైతులకు రైతు భరోసా, భూ సమస్యల పరిష్కారం వంటి అనేక హామీలు ఇప్పటికీ అమలు కాలేదని, కాంగ్రెస్ ను నమ్మి ప్రజలు ఓటు వేస్తే వారు కాంగ్రెస్ వైఫల్యాలను చూసి తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. అలాగే వృద్ధాప్య, వితంతు మరియు దివ్యాంగులకు ప్రభుత్వం అందించే ఆసరా పెన్షన్లు అర్హులైన లబ్ధిదారులకు అందడం లేదని కావున అర్హులైన దరఖాస్తుదారులను ఆమోదించి పెన్షన్లు అందేలా ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి పుట్టినరోజు వేడుకలు

**హాజరైన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశర్‌రెడ్డి**

**మహబూబ్‌నగర్ టౌన్, మార్చి 16 ప్రభాతవార్త :** మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాలకొండ వద్ద బీఆర్ఎస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పార్టీ సీనియర్ నాయకులూ, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వేడుకలకు దేవరకద్ర మాజీ శాసన సభ్యులు అల వెంకటేశ్వర్ రెడ్డి, గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్‌లు ఆంజనేయులు, రెహమాన్, పార్టీ పట్టణ అధ్యక్షులు శివరాజ్, హన్వాడ మాజీ ఎంపీపీ బాలరాజ్, మాజీ జడ్పీటీసీ నరేందర్, పార్టీ అధ్యక్షులు కరుణాకర్ గౌడ్, మహబూబ్ నగర్ మండల పార్టీ అధ్యక్షులు దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పుట్టినరోజు వేడుకల్లో ఆల

## గ్రామపంచాయతీ సిబ్బందిని సన్మానించిన సర్పంచ్

**దేవరకద్ర,మార్చి 16 ప్రభాతవార్త:** గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందిని సర్పంచ్ ఉల్లి నరేష్ ఘనంగా సన్మానించారు. కౌకుంట్ల మండల కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామపంచాయతీ సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించి, నూతన వస్త్రాలు అవసరమైన బూట్లు, బ్లౌజులు, అవసరమైన సరుకులను, అందజేసి, ఘనంగా సన్మానించిన కౌకుంట్ల సర్పంచ్ నరేష్. ఈ సందర్భంగా సర్పంచ్ నరేష్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో పంచాయతీ సిబ్బంది పాత్ర ఎంతో ముఖ్యమని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో వారు చూపుతున్న కృషి ప్రశంసనీయమని అన్నారు. ఇలాంటి సేవాభావంతో పని చేస్తూ, గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని సర్పంచ్ సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీఓ విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి కిషన్ రావు, పంచాయతీ కార్యదర్శి బుచ్చన్న, వార్డ్ మెంబర్ రవీందర్ రెడ్డి, ఆనంద్ ,కావలి లక్ష్మణ్, గ్రామపంచాయతీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి బస్టాండులో అంబలి కేంద్రాన్ని ప్రారంభం

**కల్వకుర్తి, మార్చి 16 ప్రభాతవార్త:** ఉప్పల చారిటబుల్ ట్రస్ట్, ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో కల్వకుర్తి ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాండ్ ఆవరణలో అంబలి కేంద్రం, చలివేంద్రాన్ని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ ఈ వేసవి కాలంలో దూర ప్రాంతాల నుండి వచ్చే ప్రయాణికులకు వారి దాహార్తిని తీర్చడం కోసం అంబలి కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాపిశెట్టి రాము, గంప వెంకటేష్, గంధం ప్రసాద్, దాచేపల్లి శ్రీనివాసులు, సూర్యప్రకాష్ రావు, భావండ్ల మధు, మనోహర్ రెడ్డి, దారమోని గణేష్, పూరి రమేష్, సుశీల, ఈశ్వరయ్య, వెంకటయ్య, వెంకటేష్, పోల నరేష్, శివ, నరసింహ, శ్రీనివాసులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, కల్వకుర్తి మున్సిపల్ కౌన్సిలర్, మాజీ ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శిఖర పునర్నిర్మాణ ప్రతిష్ట ప్రథమ వార్షికోత్సవం

**దేవరకద్ర,మార్చి16 ప్రభాతవార్త :** దేవరకద్ర మున్సిపాలిటీ పరిధిలోని వెలసిన శ్రీశ్రీశ్రీ ఈశ్వర వీరప్పయ్య స్వామి ఆలయంలో ఆలయ శిఖర పునర్నిర్మాణ ప్రతిష్ఠాపన ప్రథమ వార్షికోత్సవం శుక్రవారం 20న ఉదయం 8గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ బిసు నరసింహారెడ్డి, ఆలయ పూజారులు నాగరాజు నాగభూషణ్,వార్త పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు, అభిషేకాలు, నిర్వహిస్తున్నట్లు ,అదేవిధంగా శ్రీశ్రీశ్రీ ఈశ్వర వీరప్పయ్య స్వామి దేవాలయం ప్రాంగణంలో శ్రీ గణపతి పూజ స్వస్తి పుణ్యాహవాచనం నవగ్రహారాధన సర్వదేవత హవనం మరియు గిరిజా కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నారు. కావున ఇట్టికార్యక్రమంలో దాతలు భక్తాగ్రేసరులు భజనపరులు పట్టణ ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని, స్వామివారి ఆశీసులు పొందాలని ఆలయ నిర్వాహకులు కోరారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

## వార్డు మెంబర్లకు అవగాహన శిక్షణ కార్యక్రమం

**దేవరకద్ర, మార్చి 16 ప్రభాతవార్త :** దేవరకద్ర మండల కేంద్రంలోని రైతు వేదికలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్లకు ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ పరిపాలన, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు వంటి అంశాలపై వారికి సమగ్రంగా వివరించారు. అధికారులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో వార్డు మెంబర్ల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. ప్రజల సమస్యలను గుర్తించి గ్రామపంచాయతీ దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వ పథకాలు ప్రజలకు సక్రమంగా చేరేలా సమన్వయంతో పని చేయాలని పారదర్శకతతో బాధ్యతయుతంగా విధులు నిర్వహించాలని వార్డ్ మెంబర్లకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో బస్వాయిపల్లి గ్రామ సర్పంచ్ శివకుమార్, ఉపసర్పంచ్ గోవర్ధన్, గ్రామపంచాయతీ సెక్రటరీ రామచంద్రయ్య వాట్స్ సభ్యులు రాధా, మమతా, పద్మ, కురువరాజు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి విద్యాలయంలో ఫుడ్ ఫెస్టివల్ ప్రదర్శన

**శ్రీరంగాపూర్, మార్చి 16 ప్రభాతవార్త :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని ప్రగతి విద్యాలయంలో సోమవారం ఫుడ్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా విద్యార్థులు తయారు చేసుకొచ్చిన ఫుడ్ ఐటమ్స్‌ను ప్రదర్శించడం జరిగింది.జంక్ ఫుడ్‌కు దూరంగా ఉంటూ పోషకాలు ఉన్న ఆహార సాంప్రదాయాన్ని ప్రోత్సహించడం కోసం కరస్పాండెంట్ కె.సత్యం హెడ్మాస్టర్ జి నరసింహ ఆధ్వర్యంలో రకరకాల ఆహార పదార్థాలను ఒకే చోట అందుబాటులో ఉంచి ఈ కార్యక్రమాన్ని ప్రదర్శించడం జరిగింది. పాఠశాల కరస్పాండెంట్ సత్యం మాట్లాడుతూ విద్యార్థులలో ప్రజలలో ఆరోగ్యకరమైన పోషక విలువలతో కూడిన ఇంటి భోజనం యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం జంక్‌ఫుడ్‌కు దూరంగా ఉంటూ సాంప్రదాయక వంటకాల పట్ల ఆసక్తిని పెంచడం విద్యార్థులలో దాగి ఉన్న వంటకాల నైపుణ్యాలను ప్రోత్సహించడం కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ మద్దిలేటి ఉప సర్పంచ్ కళ్యాణి కారి కాజా, వార్డు మెంబర్ పుష్పలత, ఫుల్లచర్ల సర్పంచ్ బాలరాజు, ఉపసర్పంచ్ గణపతి, పాఠశాల ఉపాధ్యాయులు సురేష్,శ్రీనివాసులు, అనిల్ సునీల్, జయశ్రీ జ్యోతి మమత కవిత తదితరులు పాల్గొని విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల వంటకాలను రుచి చూసి విద్యార్థులను అభినందించడం జరిగింది.

16ఎంబిఎన్ఆర్ 11: ఫుడ్ ఫెస్టివల్‌లో పాల్గొన్న విద్యార్థులు

## ఎక్సైజ్ శాఖ వారి ఆధ్వర్యంలో అవగాహన

**ఉప్పునుంతల, మార్చి 16 ప్రభాతవార్త:** మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో సోమవారం ఎక్సైజ్ శాఖవారి ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ప్రజాపాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మద్యపానం,డ్రగ్స్,నాటుసారా నిషేధం తదితరఅంశాలపై అవగాహన నిర్వహించారు.

**సదస్సులు సరే కానీ చర్యలేవి...?**

తెలకపల్లి ఎక్సైజ్ శాఖ అధికారులు మొక్కుబడి దాడులు నిర్వ హించడంతో తుతూ మంత్రంగా చర్యలు తీసుకోవడం పట్ల ఉప్పరపల్లి గ్రామస్తులు చర్చించుకుంటు న్నారు. తమ గ్రామంలో విచ్చలవిడిగా నాటసార విక్రయ కేంద్రాలు, బెల్ట్ షాపులు నడుస్తున్నప్పటికీ చర్యలు తీసుకోవడంలో ఎక్సైజ్ శాఖ అధికారులు వైఫల్యం చెందారని గ్రామస్తులు బహిరంగంగా ఆలపిస్తున్నారు. అదేవిధంగా మండలంలో నాటుసారా విక్రయ కేంద్రాల పై చర్యలు, విచ్చలవిడిగా కొనసాగుతున్న బెల్ట్‌షాపుల పట్ల చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అవగాహన సదస్సుల కన్న ముందు చర్యలు తీసుకోవడం మంచిదని పలువురు అభిప్రాయపడుతు న్నారు. పత్రికల్లో వచ్చిన ఎవరైనా సమాచారం అందిస్తే గోప్యంగా ఉంచకుండా పత్రికల్లో వార్తలు వచ్చినందుకే తాము దాడులు చేస్తున్నామని మొక్కుబడి దాడులు చేపట్టి అమ్యమ్యాలతో సరిపుచ్చుకుంటున్నారని మండలంలోని ప్రజలు, ప్రజా ప్రతినిధులు ఆరోపిస్తున్నారు.

## జనాభా గణనలో చార్జ్ ఆఫీసర్లది కీలక పాత్ర

**జనాభా గణన డైరెక్టరేట్ కార్యాలయం ఏడి రాజు**

**మహబూబ్‌నగర్, మార్చి 16 ప్రభాతవార్త:** జనాభా గణనలో చార్జ్ ఆఫీసర్లది ప్రత్యేక పాత్ర అని జనాభా గణన డైరెక్టరేట్ కార్యాలయం ఏడి రాజు తెలిపారు. జనాభా గణనకు సంబంధించిన శిక్షణ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు కార్యక్రమం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగ జనాభా గణన డైరెక్టరేట్ కార్యాలయం ఏ.డి.రాజు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఎన్యుమరేటర్ల నియామకం, సూపర్వైజర్ల నియామకం, అలాగే హౌస్ లిస్టింగ్ బ్లాకుల నిర్మాణం వంటి బాధ్యతలను వారు పర్యవేక్షించాల్సి ఉంటుందని వివరించారు.ఇందుకు సంబంధించి సి.ఎం.ఎం.ఎస్ వెబ్‌సైట్‌లో సమాచారాన్ని ఏ విధంగా అల్లకేట్ చేయాలో టెక్నికల్ మరియు సాంకేతిక అంశాలను వివరించారు. అలాగే సెల్ఫ్ ఎన్యూమరేషన్ విధానం గురించి కూడా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్,ఆర్డిఓ నవీన్, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్, మాస్టర్ ట్రైనర్లు బాలు యాదవ్, శ్రీకాంత్ పాల్గొన్నారు. అన్ని మండలాల నుండి తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఇతర అధికారులు కూడా ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి

**మిడ్జిల్, మార్చి 16 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని బిజెపి మండల శాఖ డిమాండ్ చేశారు.మండల బిజెపిఅధ్యక్షుడు నరేష్‌నాయక్ ఆధ్వర్యంలో మండల డిప్యూటీ తహసిల్దార్ రవికాంత్ కు సోమవారం మెమొరాండం ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా యువ మోర్చా అధ్యక్షులు పల్లె తిరుపతి, మండల అధ్యక్షుడు నరేష్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వము ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలను ఇచ్చి ఏ ఒక్కటి కూడా పూర్తిగా అమలు చేయలేదని అన్నారు. యువతకు ఇచ్చిన జాబ్ క్యాలెండర్ నిరుద్యోగభృతి,వృద్యాప వితంతు, దివ్యాంగులకు పింఛన్లు, కళ్యాణ లక్ష్మి గృహ నిర్మాణ పథకము రైతులకు రైతు భరోసా భూ సమస్యలు అనేక హామీలను ఇచ్చి ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులు దరఖాస్తులు తీసుకొని సమస్యలను పరిష్కరించలేదని తక్షణమే పరిష్కరించాలని అదేవిధంగా పరిశుద్ధ నిర్వహణ మౌలిక సదుపాయాలు వీధులలో వీధి దీపాలు సరైన రీతిలో అందించడం లేదని డిమాండ్ చేశారు. గ్రామాలలో అనేక సమస్యలు పేర్కపోయినవని వెంటనే మండల పరిధిలోని ప్రజా సమస్యలను పరిష్కరిష్కరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుతున్నామని తెలిపారు. లేనిపక్షంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షుడు నరేందర్, మండల ప్రధానకార్యదర్శి వాసుదేవు,దామోదర్ రెడ్డి,వెంకట్ రెడ్డి, ఆంజనేయులు, కావలి నరేష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.


డిప్యూటి తహసిల్దార్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న బిజెపి నాయకులు

## పేదల జోలికొస్తే ఆమరణ దీక్ష చేస్తాం : బీఎస్పీ

**నారాయణపేట, మార్చి 16 ప్రభాతవార్త :**నారాయణపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే పీఏ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆగడాలు శృతిమించిపోతున్నాయని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ ఆరోపించారు. సోమవారం నారాయణపేట పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ధన్వాడ మండలం చీకర్లగడ్డ తండాకు చెందిన ఎస్టీ గిరిజనులు గత 70 సంవత్సరాలుగా సర్వే నంబర్ 708లోని 5.32 గుంటల భూమిని సాగు చేసుకుంటూ పట్టా హక్కులు పొందారని తెలిపారు. ప్రస్తుతం ఆ భూమిని బలవంతంగా లాక్కోవడానికి కొండాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శేఖర్ రెడ్డి, మాధవ రెడ్డి మరికొందరు ఎమ్మెల్యే అనుచరులు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ధన్వాడ మండలంలో కాంగ్రెస్ నాయకుల దౌర్జన్యాలు రోజురోజుకూ పెరుగుతున్నాయని అన్నారు. న్యాయం కోసం బాధిత గిరిజన రైతులు ఎమ్మెల్యే బంగ్లాకు వెళ్లినా వారికి సహాయం చేయకుండా వాటాలు అడగడం అత్యంత దుర్మార్గమని విమర్శించారు. నారాయణపేట నియోజకవర్గంలో ప్రజా పాలన నడుస్తుందా లేక కొంతమంది రెడ్డి నాయకుల పాలన నడుస్తుందా అని ప్రశ్నించారు. గిరిజన రైతుల భూముల జోలికొస్తే కాంగ్రెస్ ఎమ్మెల్యే కార్యాలయం ముందు బాధిత రైతులతో కలిసి ఆమరణ దీక్ష చేపడతామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులపై ఎస్సీ, ఎస్టీ కమిషన్, మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. గిరిజన రైతులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు అశోక్, అజయ్ కుమార్, వెంకటన్న ముదిరాజ్, శివతో పాటు బాధిత రైతులు సంజీవ్ నాయక్, బాలు నాయక్, పాండు నాయక్, గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్

## గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న సర్పంచ్

**దేవరకద్ర, మార్చి 16 ప్రభాతవార్త:** కౌకుంట్ల గ్రామంలో ఎన్నో సంవత్సరాలుగా విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా కౌకుంట్ల సర్పంచ్ నరేష్ కుమార్ ముందడుగు వేశారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ అంతరాయాలు ,తక్కువ ఓల్టేజ్ సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో చర్చించి చర్యలు చేపట్టారు. గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న సర్పంచ్ నరేష్ కుమార్ విద్యుత్ సమస్యను పూర్తిగా తొలగించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. త్వరలోనే గ్రామంలో విద్యుత్ సరఫరా మెరుగుపడి ప్రజలకు ఇబ్బందులు తొలగిపోతాయని సర్పంచ్ అన్నారు. ఈ సందర్భంగా దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి సహకారంతో కౌకుంట్ల మండల కేంద్రంలో గ్రామ అభివృద్ధి దిశగా సర్పంచ్ ఉల్లి నరేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి కిషన్ రావు తో కలిసి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కౌకుంట్లలో ఎన్నో సంవత్సరాలుగా ప్రజలను ఇబ్బంది పెట్టిన లో వోల్టేజ్ ,విద్యుత్ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే లక్ష్యంతో 8(100కేవీ) ట్రాన్స్ఫార్మర్లతో 24 గంటలు త్రీ పేజ్ కరెంట్ అందేలా, ట్రాన్స్ఫార్మర్ కట్టలు నిర్మించడానికి భూమి పూజకు శ్రీకారం చుట్టారు. గ్రామ సర్పంచ్ నరేష్ కుమార్ మాట్లాడుతూ చాలాకాలంగా ప్రధాన సమస్య విద్యుత్ లో వోల్టేజ్ సమస్యను ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, 15 రోజులో ట్రాన్స్ఫార్మర్ కట్టలను పూర్తి చేసి, ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు 24 గంటలు త్రీఫేస్ కరెంటు అందుబాటులోకి తీసుకొస్తామని సర్పంచ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కిషన్ రావు, వార్డ్ మెంబర్ కోడి సురేందర్, మాజీ ఎంపిటిసి ఆంజనేయులు, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు కురవ కొండన్న, యువజన కాంగ్రెస్ నాయకులు ప్రసాద్, వార్డ్ నెంబర్ రవీందర్ రెడ్డి, విద్యుత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.


గ్రామ సమస్యలపై దృష్టి సారించిన సర్పంచ్

## రాష్ట్ర ప్రభుత్వం హామీలను తక్షణమే అమలు చేయాలి

**నారాయణపేట, మార్చి 16 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ బీజేపీ పట్టణ అధ్యక్షులు పోషల్ వినోద్ ఆధ్వర్యంలో మున్సిపల్ ఇంజనీర్‌కు వినతి పత్రం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెలలు గడిచినా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలలో చాలా వరకు అమలు కాలేదని వారు విమర్శించారు. యువతకు జాబ్ క్యాలెండర్,నిరుద్యోగ భృతి, వృద్ధాప్య, వితంతు, దివ్యాంగులకు పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, పేదలకు గృహ నిర్మాణ పథకం వంటి హామీలు ఇంకా అమలు కాలేదని పేర్కొన్నారు. రైతులకు రైతు భరోసా సమయానికి అందకపోవడంతో వారు పెట్టుబడుల కోసం అప్పులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని తెలిపారు. అలాగే ఆసరా పెన్షన్లు అర్హులైన లబ్ధిదారులకు అందకపోవడంతో అనేక మంది వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అర్హులైన వారందరి దరఖాస్తులను వెంటనే పరిశీలించి పెన్షన్లు మంజూరు చేయాలని వారు కోరారు పేదలకు ప్రభుత్వం ప్రకటించిన గృహ నిర్మాణ పథకాన్ని వేగవంతం చేసి అర్హులైన లబ్ధిదారులకు వెంటనే ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు భూభారతి రెవెన్యూ సదస్సుల్లో ప్రజలు సమర్పించిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి వారికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మిర్చి వెంకటయ్య, టౌన్ బిల్డర్ వెంకటరాములు, శ్యాంసుందర్ గౌడ్, ఆశప్ప, రఘురామయ్య గౌడ్, గోపాల్ యాదవ్, డీలర్ అశోక్, సైదప్ప, నక్క సత్యనారాయణ, దత్తు, జాజాపూర్ మణిశంకర్‌తో పాటు పట్టణ కమిటీ వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మున్సిపల్ ఇంజనీర్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

## బిజెపి నాయకులపై పోలీసుల దాడి సరైనది కాదు

**పోలీసులపై డిఎస్పీకి ఫిర్యాదు...!!**

**జిల్లా బిజెపి నాయకులు...**

**వనపర్తి, మార్చి 16 ప్రభాతవార్త :** వాహన ప్రమాదంపై స్పందించిన దాసరాజు ప్రవీణ్‌ను స్టేషన్‌కు పిలిపించి దాడి చేసిన ఘటనపై సోమవారం డీఎస్పీ కార్యాలయంలో డిఎస్పి వెంకటేశ్వరరావుకు జిల్లా అధ్యక్షులు డి.నారాయణ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేసారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ గత శనివారం వనపర్తి పట్టణం స్వామి వివేకానంద చౌరస్తాలో జరిగిన వాహన ప్రమాదంపై స్పందించిన బిజెపి నాయకుడు దాసరాజు ప్రవీణ్‌ను పోలీసులు పోలీస్ స్టేషన్‌కు పిలిపించి నిర్బంధించి తీవ్రంగా కొట్టడంతో గత మూడు రోజులుగా ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్న దాసరాజు ప్రవీణ్‌ను పరామర్శించిన బిజెపి నాయకులు డిఎస్పి వెంకటేశ్వరరావును కలిసి వాహన ప్రమాదంపై బాధ్యత గల పౌరుడిగా బిజెపి నాయకుడిగా స్పందించిన దాసరాజు ప్రవీణ్ ను పట్టణ ఎస్సై హరిప్రసాద్, ట్రాఫిక్ ఎస్ఐ సురేంద్రబాబు రెండవ ఎస్సై శశిధర్లు కలిసి తీవ్రంగా కొట్టడం జరిగింది. వాహన ప్రమాదం పై బాధ్యతగల నాయకుడిగా స్పందించిన దాసరాజు ప్రవీణ్ పొరపాటున అన్ పార్లమెంట్ వ్యాఖ్యలు చేసి ఉంటే కేసులు చేసి రిమాండ్ విధించాలి లేదా మందలించి పంపాలి. కానీ ఉద్దేశపూర్వకంగా పట్టణ ఎస్ఐ హరి ప్రసాద్ మిగతా ఎస్ఐలతో కలిసి దాడి చేశారని జరిగిన ఘటనపై డిపార్ట్మెంటల్ విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని బాధితుడు దాసరాజు ప్రవీణ్ తల్లి దాసరాజు నాగమ్మ ఫిర్యాదు చేయడం జరిగింది. దీనికి స్పందించిన డిఎస్పి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బాధ్యతగల పౌరుడిగా ప్రతిస్పందించిన దాసరాజు వ్యాఖ్యలు ఎస్ఐల ఘటనపై పూర్తిగా శాఖ పరమైన విచారణ చేయిస్తామని ముందుగా బాధితుడు దాసరాజు ప్రవీణ్‌కు మెరుగైన వైద్యం చేయించాలని సూచించడం జరిగింది. డిఎస్పీని కలిసి ఫిర్యాదు చేసిన వారిలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ రాష్ట్ర నాయకులు అయ్యగారి ప్రభాకర్, సబి రెడ్డి వెంకట్ రెడ్డి, ఆర్.లోకనాథ్ రెడ్డి మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి, కేతూరి బుడ్డన్న పెద్దిరాజు, శ్రీనివాస్ గౌడ్, బండారు కుమారస్వామి, రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



డిఎస్పికి ఫిర్యాదు చేస్తున్న బిజెపి నాయకులు

## విద్యార్థులు ఉన్నత చదువులపై దృష్టి సారించాలి : షీ టీమ్

**నారాయణపేట,మార్చి 16 ప్రభాతవార్త :**జిల్లా ఎస్పీ డా. వినీత్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా కేంద్రంలోని లిటిల్ స్టార్స్ పాఠశాలలో సోమవారం షీ టీమ్ పోలీసులు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గుడ్‌టచ్ బ్యాడ్‌టచ్‌గురించి వివరంగా అవగాహన కల్పించారు.మహిళల రక్షణకు సంబంధించిన చట్టాలు, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ వంటి సమస్యలపై కూడా విద్యార్థులకు సమాచారం అందించారు అధికంగా సెల్‌ఫోన్ వినియోగించడం వల్ల కలిగే అనర్థాలు, సోషల్ మీడియా దుర్వినియోగం వల్ల ఎదురయ్యే ప్రమాదాల గురించి కూడా వివరించారు. విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండి ఉన్నత చదువులపై దృష్టి సారించాలని సూచించారు. ఏదైనా వేధింపులకు గురైనట్లయితే అమ్మాయిలు నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని సూచించారు. షీ టీమ్ నంబర్ 8713670398 కు ఫిర్యాదు చేస్తే వెంటనే స్పందించి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా షీ టీమ్ కానిస్టేబుళ్లు బాలరాజు, చేనప్ప మాట్లాడుతూ విద్యార్థులు తమ భద్రతపై ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏ సమస్య వచ్చినా తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో పంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, షీ టీమ్ పోలీసులు జ్యోతి, కవితతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న కవి సమ్మేళనం

**జడ్చర్ల, మార్చి16 ప్రభాతవార్త:**జడ్చర్ల పట్టణంలో మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలలో సోమవారం పాఠశాల విద్యార్థులకు ఉగాది పండుగ సందర్భంగా అమ్మఒడి చల్లన,ఉగాదిసంబరాలు అనే అంశంపై కవిసమ్మేళనం నిర్వహించారు. విద్యార్థులకు సంస్కార భారతి ఆధ్వర్యంలో నిర్వహించి, విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు.సంస్కార భారతి జిల్లాఉపాధ్యక్షుడు మాట్లాడుతూ భారతీయ కళలను పరిరక్షణకు సంస్కార భారతి కృషిచేస్తుందని హిందూ సంస్కృతి సంప్రదాయాలు ఎలుగెత్తి చాటేలా కళాప్రదర్శన నిర్వహించేటందుకు కృషిచేస్తుంది భారతీయకళలకు జీవంపోద్దాం భారతీయ కళలను ప్రోత్సహించేందుకు ప్రతి కుటుంబం తమ వంతు కృషి చేయాలన్నారు.జాతీయసాహిత్య పరిషత్ అధ్యక్షురాలు పద్మలీల మాట్లాడుతూ ఉగాదిపండుగ యొక్క ప్రాముఖ్యత వివరించారు. కార్యక్రమంలో ఊర్కొండపాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు శ్యామల,ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## వృద్ధులకు అన్నదానం

**కల్వకుర్తి,మార్చి 16 ప్రభాతవార్త:** సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా లయన్స్ క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో సోమవారం వృద్ధులకు, ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల సహాయకులకు దాదాపు 200మందికి అన్నదానం చేశారు. లయన్స్ క్లబ్ కల్వకుర్తి కార్యదర్శి కూతురు శ్రేష్ట కుమారుడు శ్రేయాన్‌ల పుట్టినరోజు సందర్భంగా సామాజిక సేవ చేపట్టామని క్లబ్ అధ్యక్షుడు చిగుళ్లపల్లి శ్రీధర్ తెలిపారు.రాబోయేరోజులు మరిన్నికార్యక్రమాలుచేపడతామని కార్యదర్శి కలిమిచర్లగోపాల్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గుబ్బ కిషన్, బీచానీ, బాలకృష్ణ, దారమని గణేష్, జూలూరు ప్రకాష్, రిటైర్డ్ ఎంఈఓ కృష్ణయ్య తదితరులున్నారు.

## 18న కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**దామరగిద్ద, మార్చి 16 ప్రభాతవార్త :** దామరగిద్ద మండలానికి చెందిన అన్ని గ్రామాల లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ము బారక్ పథకాల చెక్కుల పంపిణీ కార్యక్రమం ఈ నెల 18న ని ర్వహించనున్నారు. నారాయణపేట నియోజకవర్గ గౌరవ శాసన సభ్యులు డాక్టర్ పర్ణిక రెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరగ నుంది. దామరగిద్దలోని రైతు వేదికలో ఉదయం 10 గంటలకు చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అధికారులు నిర్ణయించారు. మండలంలోని లబ్ధిదారులకు ఈ సందర్భంగా చెక్కులు అందజేయనున్నారు.

## మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలి: మున్సిపల్ కమిషనర్

**నారాయణపేట,మార్చి16 ప్రభాతవార్త:**నారాయణపేట మున్సిపాలిటీపరిధిలోని పట్టణ ప్రజలు తమ ఆస్తి పన్ను, నీటి పన్ను, వ్యాపార పన్నులను సకాలంలో చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య తెలిపారు. సోమవారం ఆయన ఆధ్వర్యంలో పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పన్నుల వసూళ్ల కార్యక్రమం నిర్వహించారు. బకాయిలుగా ఉన్న ఆస్తి పన్నులను వసూలు చేసేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఆర్థిక సంవత్సరం ముగియడానికి ఇంకా 15 రోజులు మాత్రమే మిగిలి ఉన్నందున ప్రజలు తమ ఇంటి ఆస్తి పన్ను, నీటిపన్ను,వ్యాపార పన్నులను వెంటనే చెల్లించాలని కమిషనర్ కోరారు. పన్నులు చెల్లించడం ద్వారా పట్టణ అభివృద్ధి కార్యక్రమాలకు తోడ్పాటు అందుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు సందీప్, శివకుమార్, వాటర్ ఆఫీసర్లు సుభాని, తిప్పన్న, బిల్ కలెక్టర్లు ప్రదీప్ పాల్గొన్నారు.

## గ్రామాల్లో ప్రజా పాలనలో భాగంగా సిసి రోడ్ల నిర్మాణం


సిసి రోడ్ల నిర్మాణ పనులు చేపట్టిన దృశ్యం

**నవాబుపేట,మార్చి16 ప్రభాతవార్త:** గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రజా పాలనలో భాగంగా సీసీ రోడ్లు మంజూరు అవుతున్నాయి. ఉపాధి హామీ పథకం నిధులతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అంతర్గత రహదారులు, డ్రైనేజీల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. సోమవారం మండల పరిధిలోని పోమాల గ్రామంలో10 లక్షల నిధులతో నాల్గవ వార్డు నుంచి ఆరవ వార్డు వరకు 250 మీటర్ల సిసి రోడ్డును మండల అధికారులు, గ్రామ సర్పంచ్ కవిత నరేష్ ప్రజాప్రతినిధులు సిసి రోడ్డును ప్రారంభించారు. ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించేలా, రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచడం కోసం మండలాల్లోని గ్రామపంచాయతీలకు ఉపాధి హామీ పథకం కింద అవసరమైన గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణాలు మొదలుపెట్టారు.స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో, ప్రజల విజ్ఞప్తుల మేరకు అవసరమైన చోట పనులు మంజూరు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొందూటి కవితానరేష్ ధన్యవాదాలు తెలిపారు.మండల మార్కెట్ కమిటీ ఛైర్మెన్ హరలింగం,డి ఈ వెంకటేశ్వర్ రెడ్డి, ఈఈ శ్రీనివాసరెడ్డి, ఏఈ కురుమూర్తి, రాజేందర్ రెడ్డి , కార్యదర్శి సీనియర్ నాయకులు సదాశివరెడ్డి, డిప్యూటీ సర్పంచ్ ఆంజనేయులు, ప్రేమ్‌చంద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో 25 ఫిర్యాదులు

**నారాయణపేట, మార్చి 16 ప్రభాతవార్త:** ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి కలెక్టర్ ప్రతీక్ జైన్ ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యత నిస్తూ ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా నూతన కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం కలెక్టరేట్‌లోని ప్రజావాణి సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలను కలెక్టర్‌కు సమర్పించారు. ప్రజల సమస్యలను సావధానంగా విన్న కలెక్టర్ ప్రతీక్ జైన్ వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా నిరంతరం పరిశీలిస్తూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు తక్షణ సేవలు అందేలా ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫణీంద్రరెడ్డి, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్‌తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రంజాన్ తోఫాల పంపిణీ

**అయిజ మార్చి16, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే రంజాన్ మాసంలో పేద ముస్లిం మహిళలకు పంపిణీ చేసే రంజాన్ తోఫాలను కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. సోమవారం పట్టణంలోని 19 వ వార్డులోని మాసుమ్ ఫీర్ దర్గా మత పెద్దల సమక్షంలో రంజాన్ తోఫాల పంపిణి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అలంపూర్ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ దొడ్డప్ప హాజరై స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి తోఫాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రంజాన్ తోఫాలను ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ ఆదేశాలతో ఐజ పట్టణంలోని అన్ని వార్డులలో పేద ముస్లిం మహిళలకు ప్రతి ఒక్కరికి రంజాన్ తోఫా అందిస్తున్నట్లు తెలిపారు. ముస్లింలు రంజాన్ పవిత్ర మాసంలో ఉపవాసాలు ఉండే ఆర్థికంగా బలహీన వెనుకబడి వర్గాల కుటుంబాలకు ఈ సహాయం ఎంతో తోడ్పాటు అందిస్తుందని వారు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు షేక్షావలాచారి, ఎస్ మద్దిలేటి, ఫర్ హిన్ తప్పస్సుం, సులోచన, సంతోషమ్మల తోపాటు మాజీ కౌన్సిలర్ రాజ్ నారాయణ మరియు కాజా ముస్లిం మత పెద్దలుతో లాజిజ్ మనం షర్ఫుద్దీన్ సలీం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాంబశివుడు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి విద్యార్థులకు క్రీడల్లో శిక్షణ

**గద్వాల మార్చి 16, ప్రభాతవార్త:** తెలంగాణలోని క్రీడా పాఠశాలలలో నాలుగవ తరగతిలో ప్రవేశాల ఎంపిక కొరకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు వివిధ ఈవెంట్స్ లలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు డివైఎస్ఓ క్రిష్ణయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గద్వాల ఇండోర్ స్టేడియం లో 17.03.2026 నుంచి 26.03.2026 వరకు పది రోజులపాటు ఉదయం 6.30 నుండి 8.00 వరకు వివిధ క్రీడల్లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## వల్లూరులో పండ్లు పంపిణీ

**జడ్చర్ల, మార్చి 16 ప్రభాతవార్త :** వల్లూరు గ్రామంలో వార్డ్ మెంబెర్ రూప్ సింగ్, అంజియా నాయక్, దంజియా నాయక్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ, ముస్లిం ఐక్యమత్యంతో మెలగాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాసులు వీరేష్,డిప్యూటీ సర్పంచ్ పి.వెంకటేష్ వార్డ్ మెంబెర్స్ రాజు, శంకర్, రఘు, మజీద్ ఇమాం జహంగీర్,గౌరవాధ్యక్షుడు రషీద్, అధ్యక్షుడు ఇంతియాజ్ పెద్దలు అహ్మద్, బాబుజాని, మహమూద్,నల్లాల పాషా,సలాం, గౌస్, ఖాజపాష నవాబ్,చాన్ పాషా,నిరంజన్,ఖాదర్, జబీ,ఖలీల్, సోహేల్ అర్మాన్,షఫీ ఫయాజ్, ఇర్ఫాన్ పాల్గొన్నారు.

## జోరుగా సాగుతున్న పారిశుద్ధ్య పనులు

**ఉప్పునుంతల, మార్చి 16 ప్రభాతవార్త :** 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా సోమవారం మండలంలోని పెనిమెళ్ళ గ్రామంలో పారిశుద్ధ్య పనులు జోరుగా సాగుతున్నాయి. గ్రామంలో ఉన్న వార్డులో మురికి కాలువలో మురుగు నీరు తొలగింపు, నల్ల నీళ్ల రోడ్లపై పారకుండా చర్యలు చేపటారు. ముండ్ల కంప తొలగింపు లాంటి కార్యక్రమాలు నిర్వహించారు. పార్టీ సీనియర్ నాయకులు మేడసాని విజేందర్‌రెడ్డి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## వార్డు సభ్యులకు శిక్షణ తరగతులు ప్రారంభం

**చిన్న చింతకుంట, మార్చి16 ప్రభాతవార్త:** నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ వార్డు సభ్యులకు శిక్షణ తరగతులు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ శిక్షణ తరగతులు మండల కేంద్రంలోని రైతు వేదికలో ఐదు రోజులపాటు కొనసాగుతాయి. వార్డు సభ్యులకు ఎంఈఓ మురళి కృష్ణ, ఎంపీఓ మోసిన్, సూపరింటెండెంట్ విజయభాస్కర్, ఏపీవో నవీన్ కుమార్‌లు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఆయా గ్రామాల్లోని వార్డు సభ్యులు వార్డుల్లోని వీధిలైట్లు, పరిశుభ్రత, మంచినీటి వ్యవస్థ లపై ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అట్టి సమస్యలను పరిష్కారానికి గ్రామ సర్పంచ్, అధికారులతో సమన్వయంచేసుకోవాలనివారు సూచించారు. పంచాయతీరాజ్ చట్టం పై గ్రామసర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు అవగాహన కలిగి ఉండాలని వారుసూచించారు. వార్డు సభ్యులు నాయకత్వ లక్షణాలను కలిగి ఉండాలన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**కృష్ణ, మార్చి16 ప్రభాతవార్త:** గుడెబల్లూర్ గ్రామంలోని మార్గదర్శి పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు,అధికారులుగావ్యవహరించిఅలరించారు.కలెక్టర్‌గా సి.మాధురి, డిఇఓ గా శివశంకర్, డిప్యూటీ డివో గా నవీన్, ఎంఈఓ గా సుస్మిత, ప్రధానోపాధ్యాయులుగా శివకుమార్, పాఠశాల కరస్పాండెంట్‌గా నితిన్, పీఈటీగా జనార్ధన్, జయప్రకాష్, జై కృష్ణ, విష్ణువర్ధన్, తిరుమలేస్, తారక్, పవన్ కుమార్,రాజేశ్వరి,రాధిక, అంకిత, భ్రమరాంబిక, సురేఖ, మహేశ్వరి, భూమిక, త్రివేణి, ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బృందం, స్థానికులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి

**రాజాపూర్, మార్చి 16 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో మదీనా మజీద్‌లో పవిత్ర రంజాన్ మాస ఉపవాస దీక్షల సందర్భంగా మైనార్టీ సోదరులు రాజాపూర్ ఉప సర్పంచ్ రేష్మ నాజీమ్ బేగ్, సయ్యద్ తాహెర్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి పాల్గొని ఉపవాస దీక్షలు విరమించిన ముస్లిం సోదరులందరికీ పండ్లు తినిపించి, భోజనాలు వడ్డించి ఇఫ్తార్ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కావలి రామకృష్ణ, మాజీ ఎంపిపి హన్మగాళ్ల నర్సింహులు, మాజీ ఎంపిపి సుశీల రమేష్ నాయక్, బిఆర్ఎస్ పార్టీ మండల్ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, ఉపాధ్యక్షులు రచమల్ల యాదగిరి, మాజీ కో ఆప్షన్ సభ్యులు అల్తాఫ్ బేగ్, గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లు, బిఆర్ఎస్ పార్టీ మండల పలువురు నాయకులు, కార్యకర్తలు, మైనార్టీ సోదరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.రాబోయే రంజాన్ పర్వదినాన్ని ముస్లింలందరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలన్నారు.

## జామియా మసీద్‌లో ఇఫ్తార్ విందు

**మద్దూరు, మార్చి 16 ప్రభాతవార్త:** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని మద్దూరు పట్టణంలోని జామియా మసీద్‌లో సోమవారం సాయంత్రంఇఫ్తార్ విందును ఘనంగానిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఢిల్లీ కర్ సరస్వతి జనార్ధన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు చైర్‌పర్సన్ పండ్లను అందించి వారి ఉపవాస విరమణలో పాల్గొన్నారు. అనంతరం ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేసి, భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ ముద్ది బీములు, నర్సింహులు, రఘుపతి రెడ్డి, జంగం బాబు, కౌన్సిలర్లు గడ్డమీది గోవిందు, శంకర్ రెడ్డి, రమేష్ నాయక్, గణప చందు, పల్లెగడ్డ వెంకట్, నరసింహులు గౌడ్, సన్నీ పాల్గొన్నారు. అలాగే మజీద్ సదర్ హజ్రత్ సాబ్, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఇబ్రహీం, ఎండి అతిక్, యాసీన్, పీర్ అహ్మద్, ఎండి ఉస్మాన్, చాంద్ పాషా, రియాజ్ హాజరయ్యారు.

# టీబీజీ ఆవిర్భావం అదుర్స్..

**రాష్ట్రంలో ఒక ఆదర్శ కళాశాలగా బిఆర్ఆర్ డిగ్రీ కళాశాల**
**ముఖ్య అతిథులుగా హాజరైన నేషనల్ బయోడైవర్సిటీ అథారిటీ, చెన్నై మాజీ చైర్మన్, కళాశాల విద్యా శాఖ జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్**



ఔషధ మొక్కలను పరిశీలిస్తున్న ముఖ్య అతిథులు

**జడ్చర్ల మార్చి 16 ప్రభాతవార్త:** జడ్చర్ల డా. బి.ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల రాష్ట్రంలోనే ఒక ఆదర్శంగా నిలుస్తున్నదని పలువురు వక్తలు కొనియాడారు. స్థానిక డా. బూర్గుల రామకృష్ణ రావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల జడ్చర్లలో అభివృద్ధి చేస్తున్న తెలంగాణ బొటానికల్ గార్డెన్ ఆరవ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నేషనల్ బయోడైవర్సిటీ అథారిటీ, చెన్నై మాజీ చైర్మన్ సి. అచలేందర్ రెడ్డి, కళాశాల విద్యా శాఖ జాయింట్ డైరెక్టర్ ప్రొ॥ డి.ఎస్.ఆర్ రాజేందర్ సింగ్‌లు హాజరయ్యారు. అనంతరం ఎన్సీసీ క్యాడెట్ లు గౌరవ వందనాన్ని సమర్పించారు. అనంతరం గార్డెన్ లో దాతలు, పూర్వ విద్యార్థుల సహకారంతో నిర్మించిన ఔషధ మొక్కల కోసం ఏర్పాటు చేసిన చరక నెట్ హౌస్‌ను అచలేందర్ రెడ్డి ప్రారంభించారు. తరువాత 19931996 బి జెడ్ సి ఎంపీసీ బ్యాచ్ విద్యార్థుల సహకారం తో ఏర్పాటు చేసిన వాండా ఆర్కిడేరియంను ప్రొ॥ డిఎస్ఆర్ రాజేందర్ సింగ్ ప్రారంభించారు. అదే బ్యాచ్ సహకారం తో నిర్మించిన కాక్టస్ హౌస్‌ను కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుకన్య ప్రారంభించారు. అతిథులందరూ మొక్కలు నాటి నీళ్లుపోశారు. అనంతరం సెమినార్ హాల్ లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. సుకన్య మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కొరకు వృక్షశాస్త్ర విభాగం చేస్తున్న వినూత్న కార్యక్రమాలు ఎందరికో ఆదర్శాన్ని కలిగిస్తున్నాయని అన్నారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన సి. అచలేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటుస్కిల్ ఓరియెంటెడ్ కోర్సులు ద్వారా భావితరాలకు చదువుతోపాటు సంపాదించడం నేర్చుకోవాలన్నారు. తెలంగాణ బొటానికల్ గార్డెన్‌లో సంరక్షిస్తున్న అరుదైన ఔషధ మొక్కలు, అటవీ జాతుల మొక్కలను తక్కువ ఖర్చుకైనా అమ్మి గార్డెన్‌కు సంపాదన వచ్చేలా చేయాలన్నారు.ఈ మొక్కలను పెంచడం లో ప్రముఖ పాత్ర వహించిన డా. బి.సదాశివయ్య, విద్యార్థులను అభినందించారు. గౌరవ అతిథిగా విచ్చేసిన డిఎస్ఆర్ రాజేందర్ సింగ్ మాట్లాడుతూ బొటానికల్ గార్డెన్ లో జరిగిన అభివృద్ధిని అభినందించారు. ప్రతి కళాశాలలో కూడా మొక్కలను నాటి ప్రకృతి పరిరక్షణకు పాటుపడాలని కోరారు. డాక్టర్ బి సదాశివయ్య తెలంగాణ బొటానికల్ గార్డెన్ సమన్వయకర్త మాట్లాడుతూ గార్డెన్ అభివృద్ధి ఆరు సంవత్సరాలలో ఏవిధంగా జరిగింది అక్కడ సంరక్షిస్తున్న మొక్కల గురించి వివరించారు. సుమారు852 జాతులు,ఎనిమిది వేలకు పైచిలుకు మొక్కలను సంరక్షిస్తున్నామని తెలిపారు. జీవవైవిధ్య సంరక్షణకు, పరిశోధనలకు జడ్చర్ల ప్రాంతంలోని ఈ తెలంగాణ బొటానికల్ గార్డెన్ కేంద్ర బిందువుగా మారిందని అన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా. డి.నర్మద, కె.లత వృక్షశాస్త్ర అధ్యాపకురాలు, కళాశాల పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



తెలంగాణ బొటానికల్ గార్డెన్ ఆరవ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రముఖులు

# పార్టీ కోసం పని చేసే వాళ్లకే పదవులు

◆ వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివసేనరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి

**ఆత్మకూర్ మార్చి16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ విధానాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తూ పార్టీ కోసం పనిచేసే వాళ్ళకే పదవులు దక్కుతాయని వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివసేన రెడ్డి విజ్ఞప్తి చేశారు. సోమవారం రోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆత్మకూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల ఎన్నికల సమీక్షా సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందజేస్తున్న సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి త్వరలో జరగబోయే ఎంపీటీసీ మరియు జెడ్పిటిసి ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం విస్తృతంగా పనిచేసే వారికే పార్టీ పదవులు దక్కుతాయని లాభం చేసిన వారికి పదవులు దక్కకపోవడమే కాకుండా పార్టీలో గుర్తింపు కూడా రద్దు అవుతుందని ఆయన హెచ్చరించారు. ఇప్పటికే ఆత్మకూర్ మరియు మండలంలోని గ్రామాలలో పార్టీ అధ్యక్షులుగా పనిచేస్తున్న నాయకులు ఈ విషయాన్ని గుర్తించాలని త్వరలోనే పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్ ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా వ్యాప్తంగా మండల మరియు గ్రామ పార్టీల అధ్యక్షులు నియామకం కొనసాగుతుందని పార్టీ పదవులు ఆశించే నాయకులు జిల్లా పార్టీకి లిఖితపూర్వకంగా దరఖాస్తు చేసుకోవాలని సూచించడంతో సోమవారం రోజు ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పనిచేస్తున్న ఆర్ పరమేశ్ తో పాటుగా దాదాపుగా 16 మందికి పైబడి మండల అధ్యక్ష పార్టీ కోసం దరఖాస్తులు చేసుకోవడం విశేషం. అంతేకాకుండా మండల అధ్యక్ష ఎన్నికలు పూర్తయిన తర్వాతనే అధ్యక్షుల వారి అనుమతితో గ్రామాలలో కమిటీలు నియమించడం జరుగుతుందని శివసేనారెడ్డి సూచించారు.ఇదిలా ఉండగా ప్రస్తుతఅధ్యక్షులుగా కొనసాగుతున్నపరమేష్ కొనసాగాలంటూ పలువురు జిల్లా పార్టీ అధ్యక్షులు శివసేనారెడ్డికి విజ్ఞప్తి చేసినట్లుగా తెలిసింది.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపల్ చైర్ పర్సన్ నాగమణి వైస్ చైర్మన్ నల్లగొండ శ్రీనివాసులు ఆత్మకూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా మక్తల్ నియోజకవర్గం తులసిరాజు యాదవ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామలక్ష్మారెడ్డి, వెంకట్ నరసింహారావు, మనివర్ధన్‌రెడ్డి, మహేష్,నాగేష్,గాలిపంపు శ్రీనివాసులు, మున్సిపల్ కౌన్సిలర్లు దండు శ్రీనివాసులు,సద్దలతులసి వెంకట్ రాములు, కోట్ల తిరుపతయ్య, జుబేదా బేగం,తదితరులతోపాటుగాపలువురునాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.

## పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి

### మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి.జానకీ



రికార్డులను తనిఖీ చేస్తున్న ఎస్పీ జానకి

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 16 ప్రభాతవార్త:** పోలీస్ అధికారులు ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును బాధ్యతగా స్వీకరించి త్వరితగతిన పరిష్కరించాలని మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి ధరావత్ ఆదేశించారు. మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ డి.జానకి సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతి స్టేషన్ నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేరాల నియంత్రణలో పోలీసులు అప్రమత్తంగా ఉండి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని తెలిపారు.రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాల్సినఅవసరం ఉందని, హెల్మెట్ వినియోగం, అతివేగం నియంత్రణ, మద్యం సేవించి వాహనాలు నడపకుండాఉండేలా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.అలాగే మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ప్రమాదాలు, సమాజంపై పడే ప్రతికూల ప్రభావాల గురించి ప్రజలకు, ముఖ్యంగా యువతకు అవగాహన కల్పించాలని, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా మరియు వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు.మహిళలు, పిల్లలు, వృద్ధుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హన్వాడ సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేష్ ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు పిల్లలకు ఆస్తులను కండిషన్ గిఫ్ట్‌డిడియే చేయాలి

◆ వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి
◆ సోమవారం ప్రజావాణిలో 7 ఫిర్యాదుల స్వీకరణ



ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**వనపర్తి, మార్చి 16 ప్రభాతవార్త :** ప్రతి సోమవారం రోజు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయములో నిర్వహించే ప్రజావాణిలో భాగంగా జిల్లాలో ఈ రోజు వివిధ ప్రాంతాల నుండి 07 మంది పిర్యాదుదారులు వివిధ సమస్యలపై నేరుగా జిల్లా ఎస్పిసునిత రెడ్డికి ఫిర్యాదులు అందించారు. ఫిర్యాదు చేసిన ప్రతి ఫిర్యాదుపై వనపర్తి ఎస్పీ స్పందించి స్వయంగా ఫిర్యాదును పరిశీలించి సంబంధిత పోలీస్టేషన్ అధికారులకు తక్షణమే సదరు ఫిర్యాదులపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. తరచూ వృద్యాపంలో తల్లిదండ్రులను ఇబ్బంది లకు గురిచేస్తున్న ఫిర్యాదులు వస్తున్నందున తల్లిదండ్రులు తమ ఆస్తుల ను పిల్లలకు ఇవ్వాలనుకుంటే సాధారణ గిఫ్ట్ డీడ్ కంటే కండిషన్ గిఫ్ట్ డీడ్ ద్వారా ఇవ్వడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. ఈ డీడీ లో తల్లిదండ్రులను చూసుకోవడం వంటి షరతులు నమోదు చేయవచ్చు. భవిష్యత్తులో వృద్ధాప్యంలో వివాదాలు రాకుండా ఉండేందుకు దీనిని రిజిస్ట్రేషన్ కార్యాలయంలో చట్టబద్ధంగా నమోదు చేయించడం అవసం్మని ఎస్పీ తెలిపారు. ప్రజావాణిలో మొత్తం 07 ఫిర్యాదుల్లో 02 భూతగాదాల ఫిర్యాదులు 05 ఇతర ఫిర్యాదులు వున్నాయి.

## మామిళ్ళపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల హుండీ లెక్కింపు

### బ్రహ్మోత్సవాల్లో హుండీ రూ.2,01,362 ఆదాయం



మామిళ్ళపల్లి ఆలయంలో హుండీ లెక్కింపు

**ఉప్పునుంతల, మార్చి16 ప్రభాతవార్త:** మండలంలోని మామిళ్ళపల్లి గ్రామంలో ఇటీవల నిర్వహించిన శ్రీలక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు సంబంధించిన హుండీ లెక్కింపు సోమవారం నిర్వహించారు. గత నెల ఫిబ్రవరి 28 నుంచి మార్చి 5 వరకు జరిగిన బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులు సమర్పించిన హుండీ కానుకలను ఆలయ అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యుల సమక్షంలో లెక్కించారు. హుండీ ద్వారా రూ.1,11,281 ఆదాయం రాగా, స్వామివారి కళ్యాణం, తేరు చదివింపుల ద్వారా రూ.90 వేల081 ఆదాయం వచ్చినట్లు వారు వెల్లడించారు. ఈ బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఆదాయం దాదాపు రూ.2 లక్షల 01 వేల362 రూపాయలు వచ్చినట్లుఉత్సవకమిటీ చైర్మన్ వేముల నరసింహారావు, ఇన్స్ స్పెక్టర్ మదన్ కుమార్, ఈఓ నరసింహులు తెలిపారు.ఈ కార్యక్ర మంలో గ్రామ సర్పంచ్ మోకురాల మోహన్ గౌడ్, ఉత్సవ కమిటీ సభ్యులు బుదుగం శ్రీనివాస్ గౌడ్, చలమల గణేష్ గౌడ్, కన్సోజ్ ప్రదీప్ ప్రసాద్, ఉప సర్పంచ్ పానం సైదులు, జూనియర్ అసిస్టెంట్ నాగరాజు, ఆలయ కమిటీ మాజీ చైర్మన్లు చలమల రామస్వామి గౌడ్, మాధవరం రాజల్ రావు, జర్పాటీ సుదర్శన్, దుద్దు శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపేట జిల్లా కలెక్టర్‌గా ప్రతీక్ జైన్ బాధ్యతల స్వీకరణ

(మొదటి పేజీ తరువాయి)

చేయాలని అధికారులకు సూచించారు. భవన సముదాయ నిర్మాణంతో పాటు బయట రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల పనులను కూడా వెంటనే ప్రారంభించాలనిఆదేశించారు.ప్రధాన రహదారి నుండి కలెక్టరేట్ భవన సముదాయం వరకు మొరం మట్టి లెవెలింగ్ చేయాల్సి ఉందని ఆర్అండ్‌బి ఈఈ వెంకటరమణ కలెక్టర్‌కు వివరించారు. ఎస్టిమేట్ కంటే అదనంగానిధులు అవసరంఅవుతాయని అధికారులు తెలపగా, ముందుగానే ఎస్టిమేట్‌లో అదనపు నిధుల అవసరాన్ని పొందుపరచాల్సి ఉండేదని కలెక్టర్ సూచించారు. అనంతరం భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో జరుగుతున్న పనులను కూడా ఆయన పరిశీలించారు. అన్ని పనులను వచ్చే మూడు నెలల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫణీంద్రండ్డి, ట్రైనీకలెక్టర్ ప్రణయ్‌కుమార్, ఆర్అండ్‌బి ఈఈ వెంకటరమణ, డీఈ రాములు, ఏఈలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత ఆన్‌లైన్ సేవలు

**చిన్నంబావి, మార్చి 16 ప్రభాతవార్త :** చిన్నంబావి మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతూ...పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత ఆన్లైన్ సేవలు కల్పించనున్నట్లు మీ శ్రేయోభిలాషి ఫౌండేషన్ డైరెక్టర్ పెరుమాళ్ళ శ్రీనివాస్ తెలిపారు. సోమవారం ఫౌండేషన్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ..మండల పరిధిలోని ప్రతి పాఠశాలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ర్యాంకులు సాధించే పదవ తరగతి విద్యార్థులకు భవిష్యత్ చదువులకై టీఎస్ ఆర్ జె సి, పాలీసెట్, అగ్రిసెట్, ఐటిఐ, ఎంప్లాయిమెంట్ కార్డు, కుల,ఆదాయ ధ్రువీకరణ సంబందించిన రెవెన్యూ సేవలు తదితర ఆన్లైన్ సేవలను కల్పించడానికి మండల కేంద్రంలో ఉండే మైత్రి మీసేవలో సంప్రదించాలని తెలియజేశారు.2014 నుండి గత 11 ఏళ్లుగా ఉచిత ఆన్లైన్ సేవలు అందిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. వందలాది విద్యార్థులకు విద్య సేవలు అందించడమే తన ధ్యేయంగా పనిచేస్తున్నానని అన్నారు.ర్యాంకులుసాధించిన ఎస్సీ,ఎస్టీలకు, తల్లిదండ్రులు లేని విద్యార్థులకుపూర్తి ఉచితంగా ఆన్లైన్ సేవలు అందిస్తామన్నారు.వివరాలకు 9849928522 నెంబర్ ను సంప్రదించాలని తెలిపారు.

## సదగోడులో వైద్య శిబిరం విజయవంతం

**ఉప్పునుంతల, మార్చి 16 ప్రభాతవార్త :** మండలంలోని సదగోడు గ్రామంలో సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డా. స్వప్న ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరం విజయవంతమైంది. వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించ ఉచితంగా మందులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వైద్య అధికారిణిడాక్టర్ స్వప్న మాటాడుతూ వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రత వల్ల శరీరానికి అలసట, డిహైడ్రేషన్, గుండె నొప్పి లాంటి సమస్యలు అందుకోసమే నిత్యం రోజుకు కనీసంనాలుగు లీటర్ల నీటిని తాగాలని, ఎక్కువ ఎండలో తిరగకూడదని తేలికపాటి ఆహారం తీసుకోవాలని సూచించారు. తలనొప్పి, తల తిరగడం, వాంతులు, విరేచనాలు లాంటి లక్షణాలు ఉంటే వెంటనే స్థానిక వైద్యశాలను సంప్రదించాలని ఆమె సూచించారు. ఈ శిబిరంలో వైద్య అధికారిణి డాక్టర్ స్వప్న తోపాటు గ్రామ సర్పంచ్ గెల్వమ్మ, పంచాయతీ కార్యదర్శి అల్లాజి,ఎంపిహెచ్ఇఓ మధు నాయక్, ఎంఎల్ హెచ్ పిఎస్, హెల్త్ అసిస్టెంట్లు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మదీనా మజీద్‌ను సందర్శించిన కలెక్టర్

**మహబూబ్‌నగర్, మార్చి16 ప్రభావతవార్త:** మహబూబ్‌నగర్ పట్టణంలోని మదీనా మస్జిద్ ప్రాంతంలోని గాలిబ్ హాల్‌లో మెరాజ్ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఐదు రోజుల సమాత్ ఏ ఖురాన్"కార్యక్రమాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా సందర్శించారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని మార్చి 12 నుంచి 16 వరకు నిర్వహించిన ఐదు రోజుల కార్యక్రమంలో ముస్లిం మతానికి చెందిన పవిత్ర గ్రంథమైన ఖురాన్‌ను చదవడం, దాని అర్థాన్ని వివరణ చేయడంలక్ష్యంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ, ముస్లిం సోదర సోదరీమణులకు, ముఖ్యంగా మహిళలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఒక కుటుంబంలో ఒకమహిళ విద్యావంతురాలైతే ఆ కుటుంబమంతా వెలుగొందుతుందని పేర్కొన్న ఆమె, మహిళలు స్వయంగా చదువుకోవడంతో పాటుఇతరులను కూడా చదివించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంఅనంతరం సమాత్‌ఏఖురాన్ కార్యక్రమంలో భాగంగా ఖురాన్ పఠనం విజయవంతంగా పూర్తి చేసిన వారికి జిల్లా కలెక్టర్ బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో మెరాజ్ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ సొసైటీ స్థాపకురాలు ఆయిషా తకియుద్దీన్, జేపీ దర్గా మాజీ వక్ఫ్ బోర్డు కార్యదర్శి సయ్యద్ తకియుద్దీన్, ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు హాజీ, షార్జా నుండి వచ్చిన ఎన్ఆర్ఐ జేబా, ఫర్హతుల్లా, షఫీయుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలి

**ఉప్పునుంతల, మార్చి 16 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడువంశీకృష్ణ సూచనల మేరకు మండలంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపు పనులను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని ఉప్పునుంతల గ్రామ సర్పంచ్ చింత గాళ్ళ శ్రీనివాసులు కోరారు. సోమవారం మండల కేంద్రమైన ఉప్పునుంతలలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల ను పరిశీలించారు. గ్రామంలో మొదటి విడత కింద మంజూరైన ఇళ్లను త్వరగా పూర్తి చేసుకొని బిల్లులు పొందాలని ఆయన కోరారు. పరిశీలించిన వారిలో గ్రామ సర్పంచ్ చింత గాళ్ళ శ్రీనివాసులు, హౌసింగ్ ఏఈజయ వెంకటేష్,పంచాయతి కార్యదర్శి వెంకటేష్ తదితరులున్నారు.

## పెనిమిళ్ళ నుంచి గోనకల్లు రోడ్డు బాగు చేయాలి

**ఉప్పునుంతల, మార్చి 16 ప్రభాతవార్త:** మండలంలోని పెనిమిళ్ళ గ్రామపంచాయతీ నుంచి నల్గొండ జిల్లా డిండి మండలం గోనకొళ్ళు వరకు రోడ్డు మరమ్మతులు చేపట్టాలని ఈ ప్రాంత వాసులు కోరుతున్నారు. ఈ రోడ్డు మార్గం ఏర్పాటు చేస్తే దిండి వెళ్ళడానికి ఈ ప్రాంత వాసులకు తక్కువ దూరం ఏర్పడుతుందని ఈ ప్రాంత వాసులు కోరుతున్నారు.ఈ మార్గం మరమ్మతులు చేపడితే నల్గొండ జిల్లా దేవరకొండ, మిర్యాలగూడ తదితర ప్రాంతాలకు వెళ్లడానికి తక్కువ సమయం పడుతుందని పంచాయతీరాజ్ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకొని ఈ మార్గాన్ని బాగు చేయాలని గ్రామ సర్పంచు మెడ సాని శ్రీలత విజేందర్ రెడ్డి తోపాటు గ్రామస్తులు ఏ కరువు పెడుతున్నారు.

## గిరిజన నాయకుడిపై దాడి చేయడం హేయమైన చర్య

● మాజీ మున్సిపల్ చైర్మన్ తులసీ రాం

**ఉప్పునుంతల, మార్చి 16 ప్రభాతవార్త:** అచ్చంపేట మండలం పల్లి గ్రామ సర్పంచ్ కొర్ర కమల్ సతీష్ పై జరిగిన దాడి హేయమైన చర్య అని అచ్చంపేట మున్సిపల్ మాజీ చైర్మన్ కేతావత్ తులసీ రాం దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు ప్రజల కోసం పనిచేస్తున్న సర్పంచ్ పై జరిగిన దాడిని ఆయన తీవ్రంగా ఖండిస్తూ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. ప్రజల కోసం పనిచేస్తున్న ప్రజా ప్రతినిధి పై కొంతమంది కలిసి కర్రలతో ఇష్టానుసారంగా కొట్టడం అమానుషమని, ప్రజా సేవ చేస్తున్న నాయకుడిపై ఇలా దాడి చేయడం అంతే ప్రజాస్వామ్యంపై దాడి చేసినట్టేనని, వెంటనే దాడికి పాల్పడిన వారిని గుర్తించి అరెస్టు చేయాలని, ఈ ఘటనపై వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని గిరిజన సమాజం తరుపున డిమాండ్ చేశారు. నిందితులను కాపాడేందుకు ఎవరు ప్రయత్నం చేసిన సహించబోమని ఆయన హెచ్చరించారు. వెంటనే అరెస్టు చేసి చర్యలు తీసుకోకపోతే అచ్చంపేట గిరిజన సేవా సంఘం, టిఆర్ఎస్ పార్టీ తరఫున గిరిజన విభాగం ఆందోళన చేపడతామని ఆయన అన్నారు.